www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 | 12 పేజీలు







తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ



రాజమహేంద్రవరంలో ర్యాలీలో పాల్గొన్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు



కాకినాడ జిజిహెచ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు బేబిరాణి

అంతటా ఉత్సాహమే...

రెపరెపలాడిన అరుణ పతాకాలు ఉమ్మడి జిల్లాలో ఘనంగా మే డే వేడుకలు

మేడేకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కార్మిక, కర్షక లోకం కదం తొక్కింది. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఎర్రజెండాలు చేతబూని కార్మికులు ర్యాలీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో కార్మిక నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి... కార్మిక ఐక్యత వర్ధిల్లాలి'... అనే నినాదాలతో జిల్లా మారుమోగింది. నాయకులు స్ఫూర్తిదాయక ప్రసంగాలు కార్మికులను ఉత్తేజపరిచాయి.

ప్రజాశక్తి - యంత్రాంగం

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శ్యామలాసెంటర్ వద్ద అరుణ పతాకాన్ని సిఐటియు సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ ఆవిష్కరించారు. అనంతరం శ్యామల సెంటర్ నుంచి కోటగుమ్మం వరకు ప్రదర్శన నిర్వహించారు. తొలుత నగరంలో ఆంధ్ర పేపర్ లిమిటెడ్ వద్ద సిఐటియు పతాకాన్ని పేపర్ మిల్ యూనియన్ గౌరవాధ్యక్షులు టి.అరుణ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడారు. పదేళ్ల కాలంలో దేశంలో కార్మిక వర్గంపై, వారు పోరాడి సాధించుకున్న హక్కులపైన తీవ్రమైన దాడి జరిగిందన్నారు. కనీస వేతనాలు లేక, పెరిగిన ధరలతో కార్మికుల బతుకులు భారంగా మారాయన్నారు. మరోపక్క దేశ సంపదను, సహజ వనరులను అదానీ, అంబానీలకు దోచిపెట్టారన్నారు. పరిశ్రమల మూత, ఉద్యోగాల కోత, వేతనాలు స్తంభన, ధరల పెరుగుదల ఇలా ప్రజల నడ్డి విరగొట్టారని ఇలాంటి పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు పోలిన వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మూర్తి, కోశాధికారి కెఎస్‌వి.రామచంద్ర రావు, నాయకులు కర్రి రామకృష్ణ, పి.తులసి, ఎన్.సత్తిరాజు, శారద, సునీత, అన్నామణి, హావేల, దుర్గ, నాగమణి, ఐ. సుబ్రమణ్యం, ఎన్.రాజా తదితరులు పాల్గొన్నారు. అలాగే



అమలాపురంలో

వివిధ సెంటర్లలో వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమాల్లో నాయకులు అరుణపతాకాలను ఎగురవేశారు. రాజా దియేటర్ వద్ద బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలోనూ జాంపేట రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోను,నందం గనిరాజు సెంటర్ లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోను, ఒఎన్జిసి బేస్ కాంప్లెక్స్ వద్ద, హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద, సదరన్ డ్రగ్స్ పరిశ్రమ వద్ద, సర్వారాయ బాట్లింగ్ యూనిట్ వద్ద, అంగన్‌వాడీ, ఆశా కార్మికులు, పంచాయతీ కార్మికులు, ఇరిగేషన్ ఉద్యోగులు, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్, ప్రైవేట్ హాస్పిటల్స్ ఎంప్లాయిస్ యూనియన్,లతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సిఐటియు ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణలు జరిగాయి.

కాకినాడలో జిజిహెచ్ వద్ద నిర్వహించిన కార్యాక్రమంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి సర్కారు, రాష్ట్రంలో వైసిపి సర్కారు అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కార్మికుల పట్ల పాలకులకు చిత్తశుద్ధి కరువైందన్నారు. మేడే స్ఫూర్తితో సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సుందరయ్యభవన్ వద్ద సిపిఎం సీనియర్ నాయకులు వాసంశెట్టి చంద్రరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దింశెట్టి రామకష్ణారావు మాట్లాడారు. మేడే విశిష్టతను వివరించారు. నాయకులు చిట్టూరి విజయ్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సిఐటియు నాయకులు 8లో..

నేడు హోం ఓటింగ్


- 8న 2వ విడత పోలింగ్
- 'తూర్పు'లో 1,306 మంది ఓటర్లు
- నిర్వహణకు 69 బృందాలు, 400 మంది నియామకం



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం హోమ్ ఓటింగ్ ప్రారంభం కానుంది. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 1,306 మంది ఓటర్లు హోమ్ ఓటింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు మే 2, 8వ తేదీల్లో రెండు విడతల్లో ఈ హోమ్ ఓటింగ్ జరుగనుంది. దీని కోసం అధికార యంత్రాంగం సమయాత్తమైంది. హోం ఓటింగ్ కోసం 85 ప్లస్ కేటగిరిలో 648, పిడబ్ల్యూడి కేటగిరిలో 658 మంది 'ఫారం 12డి' అందజేశారు. హోమ్ ఓటింగు ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 69 రూట్స్ ద్వారా ఆయా ఎన్నికల సిబ్బంది తొలి విడతగా మే 2న, మిగిలిన వారికి రెండో విడతగా మే 8న ఓటు వేసే అవకాశం కల్పించారు. ఒక వేళ రెండు సందర్భాలలో ఓటు హక్కును వినియోగించుకోకుంటే వారు 8లో..

కార్టూ'నిజం'





ఘర్షణ పడుతున్న టిడిపి, వైసిపి కార్యర్తలు

గాడిమొగలో ఉద్రిక్తత

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గాడిమొగలో బుధవారం ఉద్రిక్తతత చోటుచేసుకుంది. ప్రచారంలో ఉన్న టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘర్షణ పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ ఘటనపై టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు కోరంగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 12లో..

31వ తేదీ వరకూ సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో గల7 పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మే ఒకటో తేదీ నుండి మే 31 వరకు అమల్లో ఉంటుందనీ డిఎస్‌పి డి.రామకష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, మండపేట టౌన్, మండపేట రూరల్, అంగర రాయవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 అమలులో ఉంటుందని డిఎస్‌పి తెలిపారు. దీని ప్రకారం ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి తెలియజేశారు.

పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల బుధవారం చలివేంద్రాలు ఏర్పాట్లుచేశారు. ఈసంధ్బంగా పాదచారులకు, ప్రయాణికులకు మజ్జిగ, తాగునీరు అందజేశారు.

మామిడికుదురు 216వ జాతీయ రహదారిలో దేవదాయ ధర్మదాయ శాఖ పాశర్లపూడి సత్రం ఆధ్వర్యంలో పాసర్లపూడి కొండాలమ్మ చింత సమీపంలోబుధవారం ఛైర్మన్ వాసంసెట్టి రామకష్ణ చలివేంద్రం ఏర్పాటు చేశారు బాటసారుల దాహార్తికి తీర్చాందుకు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎర్పాటు ఇవో ప్రసాదరాజు తెలిపారు. **మండపేట** మండలంలోని కేశవరం గ్రామంలో మట్టవారి సెంటర్ వద్ద ఉండమట్ల వెంకట్రావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, వైసిపి నాయకులు ఉండమట్ల శ్రీనివాస్ బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, వైసిపి నాయకులు కూసు మునేశ్వరరావు , కూసు దొరజీ , పంచాయతీ మెంబర్ ఉండమట్ల హరేరామ్ తదితరులు పాల్గొన్నారు.

30 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-మామిడికుదురు

పెదపట్నంలంక సచివాలయం-1, 2 పరిధిలో పనిచేస్తున్న 30 మంది వాలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

గ్రామాల్లో గిడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి, పాశర్లపూడి గ్రామాల్లో కూటమి బలపరిచిన పి.గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, జనసేన పార్టీ శిరిగినీడి వెంకటేశ్వరరావు మండలశాఖ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, జె.శ్రీనివాసరాజాల ఆధ్వర్యంలో ప్రజలు వీరికి స్వాగతం పలికారు. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు బైక్ పై ర్యాలీ గా అభ్యర్థి ప్రచార రథం పై ప్రచారం నిర్వహించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తు పై, ఎంపి అభ్యర్థి హరీష్ మాథూర్‌కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బోణం బాబు, ఇళ్ళ సుబ్బారావు, మద్దాల నాగబాబు, అరుమిల్లి లాల్ బాబు, వాసం శెట్టి చిన బాబు, బొంతు సూర్య భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లంకూరులో పొన్నాడ..

కాట్రేనికోన పల్లంకూరు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్, మండల కన్వీనర్ నల్ల నర్సింహమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి శ్యామ్ ప్రచారం

అమలాపురం రూరల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అమలాపురం మండలం బండారులంక లో ప్రజలను కలిసి విజల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో బుడ్డిగా శ్రీను, శివగంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం



మామిడికుదురులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు.

మామిడికుదురు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జంగా గౌతమ్, రాజోలు నియోజకవర్గం అభ్యర్థి సరెళ్ల ప్రసన్నకుమార్ బుధవారం మామిడి కుదురులో ప్రచారం నిర్వహించారు భవిష్యత్తు మారాలంటే పాలన మారాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు మ్యానిఫెస్టోలో వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు ప్రత్యేక హోదా రావాలంటే జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పి సి సి జనరల్ సెక్రటరీ మాచవరపు శ్రీమన్నారాయణ, మండల శాఖ అధ్యక్షులు అప్పన్న శ్రీరామ కృష్ణ, గెడ్డం వెంకటేశ్వరరావు, చిట్యాల జోగేశ్వరరావు, వానరాశి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ముమ్మిడివరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలేపు ధర్మారావు భార్య పాలేపు లక్ష్మి కోరారు. మండలంలోని కమిని, తానేలంక లంక ఆఫ్ తానేలంక తదితర గ్రామాలెకల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ధర్మారావు భార్య లక్ష్మి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కును ప్రయివేటు పరం కాకుండా కాపాడేది కాంగ్రెస్ మాత్రమేనని పునరుద్ఘాటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మల్లాడి శ్రీను, పాలేపు ధర్మరాజు, గిడ్డి రాజు, మల్లాడి ధనలక్ష్మి, కొవ్వూరి సంతోష్ వర్మ, పాలేపు సత్తిరాజు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అభివృద్ధి శూన్యమని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిని విమర్శించారు. చల్లపల్లి పంచాయతీలోని అన్ని గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి అయితాబత్తుల సుభాషిని ఆ పార్టీ నాయకులు ఇంటింటా వెళ్లి సుస్థిరమైన సంక్షేమ పాలన కావాలంటే తనను అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగా గౌతమ్‌లను హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ ఎన్ డి ఎ కూటమి ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం కలిగిస్తుందని అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీకి తొత్తులుగా మారాయని విమర్శించారు. సిఎం జగన్ అధికారం చేపట్టిన నాటినుండి దళితులకు చేసిన అభివద్ధి లేదని జగన్ గెలుపుకి దళితుల ఓట్లే కారణమన్నారు. దళితుల 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందని బిసి మైనార్టీలకు పదవులు ఇచ్చారే కానీ వారికి ఇప్పటికీ ఒక కార్యాలయం కానీ కుర్చీ కూడా లేదన్నారు. రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎఐసిసి కో-ఆప్షన్ సభ్యులు చీకట్ల అబ్బాయి, ఎపి సిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి, మాజీ ఎంపిపి జోగి అర్జునరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెహబూబా షకీలా, కోలా రమణ, మనీషా రమేష్,ప్రసాద్, రాజు, అయితాబత్తుల కుమార్ సింగ్, రెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న సుభాషిణి, నాయకులు



ముమ్మిడివరం మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలేపు ధర్మారావు సతీమణి లక్ష్మి ప్రచారం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదానట్రస్ట్ కు దాత బుధవారం విరాళం అందజేశారు. అంబాజీపేట మండలం, ముక్కామల వాసులు మొగలి సత్యనారాయణ కాంతం దంపుతుల మనవడు చిబీ మొగలి గౌతమ్ పుట్టిన రోజు ప్రతి సంవత్సరం జనవరి1న అన్నదానము జరిపించు నిమిత్తం రూ.52,101 విరాళంఇచ్చారని ఆలయసహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాత దంపతులకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారు.



దాత దంపతులకు స్వామి వారి చిత్ర పటం అందిసున్న ఆలయ సిబ్బంది

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

పోలింగ్ సందర్భంగా ఈనెల 13న దుకా ణాలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా సెలవు దినంగా ప్రకటిస్తూ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్, కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా సహాయ కార్మిక కమిషనర్ టి .నాగలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ నిర్వహించే మే 13వ తేదీ సోమవారం దుకాణాలు, సంస్థలకు సెలవు ప్రకటించారని ఆమె అన్నారు. ఏదైనా వ్యాపారం, వాణిజ్యం పారిశ్రామిక సంస్థ, ఏదైనా ఇతర సంస్థలలో ఉద్యోగం చేస్తున్న ప్రతి వ్యక్తి, శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికీ పొలింగ్ రోజున సెలవు మంజురు చేయాలని కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం సెలవు దినంగా ప్రకటించారని, ఓటు హక్కు వినియోగించుకున్న కార్మికులు వేతనాల్లో ఈ సెలవుకు సంబంధించి ఎటువంటి తగ్గింపు చేయరాదన్నారు. యజమాని సబ్ సెక్షన్-1,2 నిబంధనలను ఉల్లంగించే యాజమాన్యాలు జరిమానాతో కూడిన శిక్షార్హులుగా భావిస్తారన్నారు. పోలింగ్ జరిగే నియోజక వర్గం వెలుపల పనిచేసే సాధారణ కార్మికులు కూడా ఓటు వినియోగించుకోవడానికి అర్హులని తెలిపారు. పోలింగ్ రోజున కార్యాలయం మూసి వేయనప్పటికీ, కార్మికులు సెలవు వేతనాలకు అర్హులని తెలిపారు. కార్మికశాఖ ఆదేశాలను యజమానులు అందరు పాటించి షాపులు, సంస్థల్లో పనిచే స్తున్న కార్మికులకు ఎన్నికల రోజున ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు మంజూరు చేయాలన్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా లోని సహాయ కార్మికులు అందరికి మే, 13 న వెతనముతో కూడిన సెలవు ఇవ్వవలసిందిగా వివిధ యాజమాన్యాలకు అవగాహన కలిపించాలి అని ఆదేశాలు ఇచ్చామన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం



ఆలమూరులో మేడే వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో బుధవారం మేడే (కార్మిక దినోత్సవాన్ని) ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన మేడే వేడుకల్లో సిఐటియు, యుటిఎఫ్, అంగన్‌వాడీ కార్యర్తలు, ఆశాలు, మిడేమీల్ కార్మికులు, తదితర యూనియన్లు పాల్గొన్నారు. ప్రజాసంఘాల నాయకులు, వివిధ యూనియన్ల నాయకులు మేడే జెండాలను ఎగురవేశారు.

మండపేట : సమస్యల పరిష్కారానికి పోరాటలే శరణ్యమని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. కార్మిక దినోత్సవాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మేడే జెండాను సిఐటియు ఆమె కార్మిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ చికాగో నగరంలో ఆరోజు మిడిల్ లో పనిచేస్తున్న కార్మికులందరూ పని గంటల తగ్గించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, మహిళలు పోరాటంలోకి రావడం వారిపై కాల్పులు జరపడం అనేక మంది కార్మికులు చనిపోయారన్నారు. మనం మే 1న కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అయితే ఈరోజు కార్మికులు కట్టు బానిసలుగా చేసేటట్టుగా చట్టాలు తీసుకొచ్చి మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా కార్పొరేట్లకు దోసి పెడుతున్నారని, యాజమాన్యాలు కనుకూలంగా కార్మిక చట్టాలు మార్చడం, అలాగే భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రద్దు, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలయ్యి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ సమస్యలపై సిఐటియు మేడే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు చేస్తుందని కార్మిక వర్గం తమ సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి.కొండ, కె.నరేంద్ర, సిహెచ్.రాణి, ఎం.సూరి కుమారి, కె.కుసుమ, ఎ.వజ్రం, దేవకి, సుశీల, కె. విజయ్ లోవరాజు, లలిత మరియు ద్వారపూడి రైల్వే జట్టు కార్మికులు పాల్గొన్నారు. రాయవరం మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ సీనియర్ నాయకులు ఎస్.కృష్ణకుమారి మేడే జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ డి.ఆదిలక్ష్మి మేడే ప్రాముఖ్యతను వివరించారు. నూతనంగా ఏర్పడిన ఎలక్ట్రిషియన్స్, ప్లంబర్స్ వర్కర్స్ అసోషియేషన్ యూనియన్ సభ్యులతో పాటు అంగన్‌వాడీ, ఆశా, మిడ్ డే మీల్స్ సంఘాల ప్రతినిధులు కమల, నూకరత్నం, తులసీ, దుర్గ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** తహశీల్దార్ కార్యాలయం ఎదుట మేడే దినోత్సవం పురస్కరించుకుని సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఆయా జెండాలను సీనియర్ నాయకులు ఆవిష్కరించారు. అసువులు బాసిన వారికి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి మన హక్కులు సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ మండల కార్యదర్శి కెవిఆర్.బాపూజీ, యుటిఎఫ్ నాయకులు అద్దరి శ్రీనివాసరావు, వైవివి.రమణ, పివివిజి ఎస్ఎన్.మూర్తి, జె.మనోజ్, భాస్కర్ రెడ్డి, ఈదర రమేష్, నాగేశ్వరరావు, శ్యామల, అంగన్‌వాడీల నాయకులు యు.సుశీల, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, మెర్సి ఫ్లోరెన్స్, ఎస్‌టియు నాయకులు, మిడ్డే మీల్స్, ఆశా కార్యకర్తలు, వివిధ ఆటో సంఘాల యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మే డే దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వి.భీమ శంకరం కార్మికుల మధ్యలో ఎగరవేశారు. పిడిఎస్‌యు నాయకులు బి.సిద్ధు, ఐఎఫ్ టి యు నాయకులు చింతా రాజారెడ్డి ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గం తమ హక్కుల రక్షణ కోసం దోపిడీ ప్రభుత్వాలు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో రాజీలేని పోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ, కంటే సత్య నారాయణ, పోలిశెట్టి శ్రీనివాస్, రైతు కూలీ సంఘం నాయకులు రావి భాను, కె.పనస రామయ్య, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బి. సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని పలు గ్రామాల్లో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం తదితర గ్రామాల్లో యుటిఎఫ్, సిఐటియూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడే పతాకాన్ని ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. మేడే స్ఫూర్తి తో సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని కార్మికులకు పిలపునిచ్చారు. కార్యక్రమంలో అంగనవాడి ప్రాజెక్ట్ లీడర్ మేడిశెట్టి బేబీ, మండలలీడర్ ఎం.జానకి దేవి, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డివి.రాఘవులు, జిల్లా సహ అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్, మండల అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు, కార్మిక సంఘాలు, ఉపాధ్యా యులు, వడ్రంగి, తాపీమేస్రి, ఆటో యూనియన్ సభ్యులు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు. **రాజోలు:** మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని కౌలు రైతు సంఘం నాయుకులు పీతల రామ చంద్రరావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో రాజోలు సాయిబాబా సెంటర్ లో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు బుంగ సత్యనారాయణ, ఐద్వా నాయుకురాలు అన్నపూర్ణ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** మండల వ్యాప్తంగా మేడే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు విప్పర్తి మోహన్ రావు, విత్తనాల రాంబాబులు మాట్లాడుతూ మేడే స్ఫూర్తిని ప్రతి కార్మికుడు ఆదర్శంగా తీసుకొని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పల్లంకూరు, కందికుప్ప, గొంతుకూరు, కాట్రేనికోన గ్రామాల్లో మేడే జెండాలను ఆవిష్కరించారు. వేడుకల్లో భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, కొబ్బరి ఒలుపు దింపు కార్మికులు, స్కూల్ ఆయాలు సంఘాలకు చెందిన మహేశ్వరి, వెంకటలక్ష్మి, గుత్తుల కనకదుర్గ, ఎం.వెంకటలక్ష్మి, గంజా సత్తిబాబు, కృష్ణ, నాగు, బొంతు పార్వతి, గోడ దుర్గ, శైలజ తదితర కార్మికులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్లగేటు సెంటర్ లోని సిఐటియు కార్యాలయంలో బుధవారం మే డే వేడుకలు నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్ సిఐటియు జెండాను ఎగురవేయగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు దొమ్మేటి వీర రాఘవులు వ్యవసాయ కార్మిక సంఘం జెండా ను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు భానిస సంకెళ్లు తప్ప అనే నినాదం స్ఫూర్తితో భూర్జువా పాలక పక్షాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాము బాలయ్య, మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ అద్వర్యంలోని మిత్రపక్షాల కూటమి అయిన ఇండియా కూటమిని గెలిపించాలని కార్మికులకు సూచించారు. ఈ వేడుకల్లో దొమ్మేటి వీర రాఘవులు లక్ష్మణ రావు సత్యనారాయణ, జట్టు కార్మిక సంఘం, దింపు కార్మిక సంఘం, ఒలుపు కార్మిక సంఘం, అంగన్ వాడీ కార్యకర్తలు గాలి మంగాయమ్మ, టి.శ్రీదేవి, సత్యవతి, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే నగర పంచాయతీ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అద్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలోఎం. శ్రీనివాస రావు, ఎస్.అజయ్ కుమార్, ఎన్.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు :** మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు సినిమా హాల్ సెంటర్ లో వినాయక పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనిశెట్టి పండు పతాకాన్ని ఆవిష్కరించారు. **అమలాపురం రూరల్:** అమలాపురం ఆటో వర్కర్స్ యూనియన్, ఉపాధి హామీ పథకం కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో అమలాపురంలో మేడే జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. వర్కర్స్ యూనియన్, భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ముత్తాబత్తుల నాగమణి, కె.వి.రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు ప్రెసిడెంట్ పండు నాగరాజ్, సెక్రెటరీ మున్నా, పి నాగరాజు, పాములు వెంకటేశ్వరరావు,బి రుద్ర,కే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ స్తూపం వద్ద కార్మిక దినోత్సవం సందర్భంగా అరుణ పతాకాన్ని యుటిఎఫ్ పెన్షనర్స్ వింగ్ కార్యదర్శి కెవి.రమణ, పూర్వ అధ్యక్షులు ఎమ్‌వివి.సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వై.మురళి, ప్రధాన కార్యదర్శి జి.రామ్ కుమార్, సహాధ్యక్షులు పి.భాస్కర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు, పాల్గొన్న కె.కృష్ణవేణి తదితరులు



ముమ్మిడివరంలో మేడే వేడుకలు



కె.గంగవరం మెయిన్ రోడ్డులో ర్యాలీ



రాజోలులో కార్మిక దినోత్సవం



కపిలేశ్వరపురం మండలం అంగరలో ..



కొత్తపేటలో మేడే వేడుకలు



కాట్రేనికోన మండలంలో ..

బాల్య వివాహాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిడిపిఒ ఎం.పూర్ణిమ హెచ్చరించారు. బుధవారం స్థానిక రామాలయం సమీపంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలల హక్కుల ఉల్లంఘన, బాలికల అక్రమ రవాణా బాలలపై వేధింపుల వంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఎవ్వరైనా అటువంటి చర్యలకు పాల్పడితే వెంటనే సమాచారం పోలీసులకు, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకట్రావు, డిసిపియు కౌన్సిలర్ దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగ పార్వతి, జిల్లా పిల్లల ప్రొడక్షన్ అధికారి సిహెచ్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సునీల్ సతీమణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయ భూపాలపట్నంలో బుధవారం వైసిపి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ సతీమణి బిందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్లల నాగేంద్రబాబు, పరిమి శ్రీను, పుట్టా వెంకటరావు, గుణ్ణం రామ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

దాట్లను కలిసిన మద్యం షాపుల యజమానులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజును మద్యం షాపుల యజమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మద్యాన్ని పాత విధానంలో కొనసాగేలా వచ్చే కూటమి ప్రభుత్వంలో కృషి చేయాలని కోరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లిక్కర్ యూనియన్ సభ్యులు ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో జరిగిన ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, ట్రెజరర్ తాతాజీ, ముమ్మిడివరం నియోజకవర్గ నాయకులు కోలా సాయిబాబు, నారాయణ, బుజ్జి, కాసుబాబు పాల్గొన్నారు.

కూటమి నేతల ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఉప్పంపాలెం, మల్లంపేట తదితర గ్రామాల్లో జనసేన. కూటమి నేతలు ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్, టిడిపి ప్రత్తిపాడు నియోజవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, ప్రకృతి సతీష్, నాగు లవరాజు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో సత్య ప్రభ ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ మండలంలోని గిరిజన గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలకు చెరో ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని దారపల్లి, బాపన్న దొర చెరువు, కె.మిర్తివాడ, కొండపల్లి, బురద కోట, కిత్తమూరిపేట గ్రామాల్లోని గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు.

సుభాష్ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - కాజులూరు

టిడిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ బుధవారం మండలంలోని చేదువాడ, తిప్పరాజుపాలెం, అయితపూడి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామ సర్పంచులు యాళ్ల మాణిక్యంబ, పెద్దిరెడ్డి చంద్రరావు, మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాసంశెట్టి సుభాష్ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గుదూరు సర్పంచ్ పోతు పరమేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నవరలో దవులూరి చంద్రకళ ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబును గెలిపించాలని ఆయన సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక నవర గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెలబ్రిటీల సందడి..సెల్ఫీల కోసం పోటా పోటీ

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి


ప్రచారం నిర్వహిస్తున్న బుల్లితెర నటులు

పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అధ్యక్షుడు, సినీ హీరో పవన్ కళ్యాణ్ పోటీ చేయడంతో స్థానికంగా సెలబ్రిటీల సందడి నెలకొంది. రోజుకొక హీరో, టీవీ నటులు జనసేనకు మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు వస్తుండటంతో వారితో ప్రజలు సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఇతర నియోజకవర్గాల్లో వారాహి యాత్రతో పాల్గొనడంతో పిఠాపురంలో పవన్‌కు మద్దతుగా ప్రచారం కోసం సినీ నటులు పెద్దఎత్తున చేరుకుంటున్నారు. 4 రోజుల కిందట మెగా హీరో వరుణ్ తేజ్ ప్రచారం సాగించారు. నాగబాబు నియోజకవర్గంలో ఉండి జనసేన ప్రచారంతోపాటు, ఆయా సామాజికవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం యు కొత్తపల్లి మండలంలో ఉప్పెన చిత్రం హీరో వైష్ణవి తేజ్ పలు గ్రామాల్లో రోడ్డు షోలు నిర్వహించారు. అలాగే సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను పిఠాపురం చేరుకుని వారి వంతుగా పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ప్రచారం మొదలుపెట్టారు. ఇప్పటికే హైపర్ ఆది, ఇతర సినీ నటులు, టీవీ నటులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుల్లి, వెండి తెరలపై కన్పించే నటీనటులు తమ ఇళ్ల ముందే ప్రత్యక్షం కావడంతో ప్రజలు, అభిమానులు వారితో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడు తున్నారు. త్వరలోనే సాయిధరమ్ తేజ్, రామ్‌చరణ్, అల్లు అర్జున్, చిరంజీవితో సహ ప్రచారానికి వస్తున్నట్లు ఊహా గానాలు విన్పిస్తున్నాయి.

కుమారి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ఆర్‌టిసి డిపోలో కండక్టర్‌గా సేవలందించి పదవి విరమణ పొందిన టిఎస్.కుమారి సేవలు ప్రశంసనీయం అని డిపో మేనేజర్ జివి.సత్యనారాయణ కొనియాడారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన అభినందనలో కుమారి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోపక్క ఉద్యోగ ధర్మాన్ని 27 సంవత్సరాలపాటు సేవలందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకులు బి.నానిబాబు, యుబిఎం.కుమార్, కె.త్రిమూర్తులు, జివి.రామారావు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులు పక్కాగా నమోదు

ప్రజాశక్తి - కాకినాడ


సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు ఆసిఫ్

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ఖర్చును పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆసిఫ్ రాజకీయ పార్టీలను కోరారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చుకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకౌంటింగ్ సిబ్బందితో సంప్రదిస్తూ సందేహాలు నివృత్తి చేసుకుని రోజువారీ ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. నిబంధనల ప్రకారం చేసిన వ్యయాలను రికార్డ్ చేయాలని కోరారు. రెండవ విడత ఈనెల ఆరవ తేదీన, మూడవ విడత 10వ తేదీన రికార్డులను తనిఖీ చేస్తామన్నారు. ఎన్నికల ఖర్చు నమోదులో పారదర్శకత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో రికార్డుల తనిఖీతోపాటు ఇవిఎం, వివి ప్యాట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. ఈ సమావేశంలో సిటీ నియోజకవర్గ ఆర్ఒ జె.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులతో వైసిపి నేతల సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సునీల్

పట్టణ పరిధిలోని ఆర్య వైశ్య సంఘాల నాయకులతో వైసిపి నేతలు సమావేశం అయ్యారు. స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాలులో బుధవారం జరిగిన ఈ సమావేశంలో వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, వైసిపి పెద్దాపురం ఎంఎల్ఎ అభ్యర్థి దవులూరి దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘాల నాయకులు దొరబాబు, సునీల్‌లను పూల మాలలతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్ చాంబర్ మాజీ అధ్యక్షులు డాక్టర్ గోరకపూడి చిన్నయ్యదొర, నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, ఊబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్, మద్దాల శ్రీను, పాగా సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రూ.1000 కోట్లతో యాసిడ్ ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్


ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కాకినాడలో ఫాస్ఫరిక్ యాసిడ్-సల్ఫ్యూరిక్ యాసిడ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్ తెలిపారు. గత నెల 26న కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శంకర సుబ్రమణియన్ గ్లోబల్ టెక్నాలజీ భాగస్వాములతో కీలక ఒప్పందాలపై సంతకం చేశారని తెలిపారు. రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్ట్ రెండేళ్లలో ప్రారంభించబడుతుందని అంచనా వేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతిపాదిత రోజుకు 650 టన్నుల(టిపిడి) ఫాస్ఫరిక్ యాసిడ్ సౌకర్యం అధునాతన డిఎ-హెచ్ఎఫ్ (డైహైడ్రేట్ అటాక్-హెమీ హైడ్రేట్ ఫిల్ట్రేషన్) ప్రక్రియ సాంకేతికత మరియు ఆటోమేటెడ్ డిసిఎస్ సిస్టమ్‌తో రూపొందించబడిందని వివరించారు. ఇది కంపెనీ బ్యాక్ వార్డ్ ఇంటిగ్రేషన్ సామర్థ్యాలను మెరుగుపరుస్తుందని, కాకినాడ ప్లాంట్ దిగుమతి చేసుకున్న యాసిడ్ అవసరాలలో 50 శాతం కంటే ఎక్కువ భర్తీ చేయడం ద్వారా దాని ఎరువుల తయారీకి ఫాస్ఫరిక్ ఆమ్లం స్థిరమైన సరఫరాలను అందిస్తుందన్నారు. వ్యర్థ ఉష్ణ ఉత్పత్తి నుంచి శక్తిని పెంపొందించడంతోపాటు ఫాస్ఫరిక్ యాసిడ్ తయారీలో క్యాప్టివ్ అవసరాలను తీర్చడానికి 1800 టిపిడి సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్‌ను సైతం ఏర్పాటు చేయాలని కంపెనీ ఆలోచిస్తుందని తెలిపారు. ఫాస్ఫరిక్ ఆమ్లం మరియు సల్ఫ్యూరిక్ ఆమ్లం డిఎపి, ఎన్‌పికె వంటి ఫాస్ఫాటిక్ ఎరువుల తయారీకి కీలక మాధ్యమంగా ఉపయోగించబడతాయని వివరించారు. ప్రస్తుతం విశాఖపట్నం ఎన్నూర్‌లోని కంపెనీ ఎరువుల కర్మాగారాలు క్యాప్టివ్ సల్ఫ్యూరిక్ ఫాస్ఫరిక్ యాసిడ్ సౌకర్యాలతో పూర్తిగా అనుసంధానించబడ్డాయని వివరించారు. కాకినాడలో ప్రతిపాదిత విస్తరణ ప్రణాళిక ఈ యూనిట్‌ను కూడా సమీకృత కాంప్లెక్స్‌గా మారుస్తుందని తెలిపారు. సుమారు 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో, కోరమాండల్ కాకినాడ ప్లాంట్ భారతదేశంలో రెండవ అతిపెద్ద ఫాస్ఫటిక్ ఎరువుల కంపెనీగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడి ఎరువుల తయారీలో స్వయంసమృద్ధి లక్ష్యాలను బలోపేతం చేసే దిశగా కోరమాండల్ ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా, మేము మా మైనింగ్ ప్రాజెక్ట్‌లో పెట్టుబడులతో అప్‌స్ట్రీమ్ సప్లైచైన్ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో ఫాస్ఫరిక్ సల్ఫ్యూరిక్ యాసిడ్ కోసం ఇంటర్మీడియట్ ఉత్పత్తుల సామర్థ్యాన్ని సష్టిస్తున్నామని చెప్పారు. కాకినాడలోని ప్రతిపాదిత ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో సమానంగా నిర్మించబడుతుందని వివరించారు. ఎంఇసిఎస్ ఇంక్ ఇఐ అండ్ ఇండియా సేల్స్ వైస్ ప్రెసిడెంట్ థియరీ మారిన్ మాట్లాడుతూ "ప్రపంచ స్థాయి సల్ఫ్యూరిక్ యాసిడ్ టెక్నాలజీని అందించడానికి కఠినమైన పర్యావరణ అనుకూల ప్రమాణాలు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పని తీరుకు హామీనివ్వడం ఉద్గారాల నియం త్రణను అందించడానికి మేము కోరమాండల్‌తో సన్నిహితంగా పనిచేయనున్నామని ఆయన అన్నారు. తెస్సెంక్రుప్ యుహెచ్ డిఇ ఎండి రాజేష్ కామత్ మాట్లాడుతూ "మా సామర్థ్యాలపై విశ్వాసం ఉంచినందుకు కోరమాండల్ ఇంటర్నేషనల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారోతి శివ గణేష్ అన్నారు. బుధవారం మండలంలోని కె.గోపాలపురం, ఎన్‌టి.రాజాపురం, గండేపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ, కాటే జయ, పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మామిడాడ మాజీ సర్పంచ్ వేగి రాంబాబు టిడిపిలో చేరారు. బుధవారం మామిడాడలో ఆయనకు టిడిపి నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి, జనసేన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, సత్యనారాయణ, వేగి రామకృష్ణ, దేశెట్టి శ్రీనివాస్, దాడి వెంకటేశ్వరరావు, బొడ్డేటి సుమన్, మద్దాల దుర్గబాబు, అల్లు రామరాజు పాల్గొన్నారు.

వరుపుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని పలు గ్రామాల్లో వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సుబ్బారావు విస్తృతంగా పర్యటించారు. పెద్దమల్లాపురం పంచాయతీ పరిధిలోని శృంగధార, ఎర్రవరపుపురం, అంకంపాలెం, సిద్ధివారి పాలెం, వేళంగి పంచాయతీ పరిధిలోని పోలవరం, అచ్చంపేట గ్రామాల్లో ఆయన పర్యటించి రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడాల దొంగబాబు, ఈగల అప్పారావుయాదవ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యానాంలో ఘనంగా మేడే దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి రైస్ మిల్ ఫ్యాక్టరీ వద్ద మేడే దినోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం కార్మికులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుడే దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యానాం సిఐటియు కన్వీనర్ కుంచె సత్యనారాయణ, వివిధ యూనియన్ నాయకులు సబ్బతి రాంబాబు, తిరికోటి శీన, చిన్ని, చంటి, సుబ్రహ్మణ్యం, బయట మూర్తి, బైరవ మూర్తి, దుర్గారావు, సిలోమోన్, సత్యనారాయణ, మధుబాబు, మణికంట, గణేష్, శివకుమార్, యానం రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ దాట్ల దేవదానంరాజు, కెవివి.సత్యనారాయణ పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు

కడియంలో పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కడియం

కడియం మండలంలో బుధవారం సాయంత్రానికి 80 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ నెలలో పింఛన్లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేయగా బ్యాంకు ఖాతాలు అందుబాటులో లేని 3,358 మంది పింఛనుదారులకు సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు ఇంటింటికీ తీసుకెళ్లి ఇవ్వాల్సి ఉంది. మొదటి రోజు 2,687 మందికి పంపిణీ చేసినట్టు ఎంపిడిఒ జి.రాజ్ మనోజ్ తెలిపారు. బ్యాంకు ఖాతాలో జమ అయిన పింఛనుదారులు గురువారం వెళ్లి డ్రా చేసుకోవచ్చని సూచించారు. ఎవరూ సచివాలయ కార్యాల యాలకు రావాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికైనా బ్యాంక్ ఖాతాలకు జమ కాకపోతే వారు సమాచారం ఇవ్వాలని ఎంపిడిఒ సూచించారు. మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పింఛన్ల పంపిణీని పరిశీలించారు.

ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండల కేంద్రం ఉండ్రాజవరం మైత్రేయ బుద్ధ విహార భౌద్ధ ధమ్మ పీఠం ఆధ్వర్యంలో ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు బౌద్ధదమ్మ పీఠం పీఠాధిపతి భంతే అనాలయో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి జూన్ 2వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. 3వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, గణితంలో బేసిక్స్‌లో శిక్షణ ఇస్తారన్నారు. రిజిస్ట్రేషన్ కోసం టి.కృష్ణను 9866848509లో సంప్రదించాలని గ్రామ పెద్దలు మల్లిన సత్యనారాయణ, బూరుగుపల్లి కళారావు తెలిపారు. ఈ అవకాశం 60 మందికి మాత్రమే ఉంటుందన్నారు.



చలివేంద్రంలో మజ్జిగ తాగుతున్న కార్మికులు

గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని మోర్త, ఉండ్రాజవరం, చివటం, తాడిపర్రు, పాలంగి గ్రామాల్లో మజ్జిగ చలివేంద్రాలను గ్రామ రహదారుల వెంబడి ఏర్పాటు చేశారు. మోర్తలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్రంలో బుధవారం గ్రామానికి చెందిన తూము రామారావు, వెంకటలక్ష్మి కుమారుడు చిరంజీవి 15 లీటర్ల పెరుగుకు ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ఉండ్రాజవరంలో పశువుల ఆసుపత్రి వద్ద, పాలంగిలో ప్రధాన రహదారి వద్ద, తాడిపర్రు ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల వద్ద యువకులు, ఆయా కమిటీల సభ్యులు పాదచారులకు, ప్రయాణికులకు కుండల్లోని చల్లటి మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. ఇప్పటికే ప్రారంభించి నెల రోజులు దాటినా ఎండలు మండుతున్న కారణంగా మరో నెలరోజులపాటు చలివేంద్రం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పారదర్శకంగా ఇవిఎంల ర్యాండమైజేషన్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఎన్నికల పరిశీలకులు, పోటీలో నిలిచిన అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్, రాజమండ్రి రూరల్, రాజానగరం నియోజకవర్గాలు, అనపర్తి, రాజమండ్రి సిటీ, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజక వర్గాల్లో ఆయా పార్టీల అభ్యర్థుల సమక్షంలో ఇవిఎంల ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారి డాక్టర్ కె.మాధవీలత మాట్లాడారు. రాజమండ్రి పార్లమెంట్, రాజమండ్రి రూరల్, రాజానగరం అసెంబ్లీ నియోజక వర్గాల ఇవిఎం యూనిట్స్ కలెక్టరేట్‌లో ర్యాండమైజేషన్ చేశామన్నారు. నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల సమక్షంలో ఎన్ని రౌండ్ల ర్యాండమైజేషన్ చెయ్యాలో అడిగి ఆ మేరకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. జిల్లాలో 1,577 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఇవిఎం యూనిట్స్ కేటాయింపులు చేశామన్నారు. తొలుత పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ఇవిఎం యూనిట్స్ ర్యాండమైజేషన్ అసెంబ్లీ వారీగా ర్యాండమైజేషన్ మూడు రౌండ్లఓ చేసి, మూడో రౌండ్‌ను నిర్ధారించామన్నారు. బ్యాలెట్ , కంట్రోల్ యూనిట్స్ 20 శాతం అధికంగా, వివి పాట్స్ 30 శాతం అధికంగా కేటాయింపు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకి సంబంధించి సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, కమల్ కాంత్ సరోఛ్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి పాల్గొన్నారు.

'చంద్రబాబుపై ఛార్జ్ షీట్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమిలో భాగస్వామ్య బిజెపి ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేసిందో చంద్రబాబు సమాధానం చెప్పాలని రాజమండ్రి ఎంపీ, వైసిపి సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. బుధవారం నగరంలోని విఎల్.పురం మార్గాని ఎస్టేట్స్‌లోని కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 'చంద్రబాబుపై ఛార్జిషీట్' పోస్టర్‌ను ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పార్టీ పరిశీలకుడు రావిపాటి రామచంద్రరావు, సీనియర్ నేతలు పోలు విజయలక్ష్మి, నక్కా శ్రీనగేష్, పాలిక శ్రీను తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు 'ఫ్రీ ఫ్రీ' హామీలు అమలులో సాధ్యం కాదని తెలిసే బిజెపి ఇబ్బంది పడుతోందని, చంద్రబాబు హామీలను ప్రజలు విశ్వసించరనే విషయాన్ని బిజెపి అగ్రనేతల మనోభావాలు చెప్పకనే చెబుతున్నాయన్నారు. టిడిపి మేనిఫెస్టోను కూటమిలో బిజెపి సమర్థిస్తోందా లేదా అనేది బీజేపీ అగ్ర నేతలే ప్రకటించాలన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదని, ఇప్పుడు అంతకు మించి హామీలతో ప్రజలను నమ్మించి వంచించడానికి యత్నిస్తుండబట్టే ఛార్జిషీట్ పోస్టర్ ఓపెన్ చేయాల్సి వచ్చిందని ఎంపీ భరత్ తెలిపారు.

రాజానగరంలో తుది విడత ర్యాండమైజేషన్

ప్రజాశక్తి-రాజానగరం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజానగరం నియోజక వర్గంలో రెండోవ తుది విడత ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ ఎ,.చైత్ర వర్షిణి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో నియోజకవర్గాల పరిధిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎంలు) బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వివి పాట్స్ ఓటర్ రెండో, తుది విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నియోజకవర్గాలుగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి చైత్ర వర్షిణి మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గానికి 216 పోలింగ్ కేంద్రాల్లోను అదనంగా 20 శాతం ఇవిఎంలు కలిపి 259, బ్యాలెట్ యూనిట్లు 259, కంట్రోల్ యూనిట్లు 30 శాతం అదనంగా కలిపి 280 వివిప్యాట్‌లు కేటాయించినట్టు తెలిపారు.



ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఆర్ఒ చైత్ర వర్షిణి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కడియం

కడియం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద తలపెట్టిన విద్యుత్ మరమ్మతుల నిమిత్తం వేమగిరి విద్యుత్ సబ్-స్టేషన్ జేగురుపాడు ఫీడర్‌కు గురువారం గురువారం, ఉదయం 06.00 గంటల నుంచి 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ తెలిపారు. మండలంలోని జేగురుపాడు, కడియపుసావరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి వినియోగదారులు సహకరించవలసినదిగా కోరుతున్నామన్నారు.

కార్మిక వాడల్లో ఎగిరిన ఎర్రజెండా

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక వాడల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. పోరాటి సాధించుకున్న హక్కుల రక్షణకు కార్మికులు నడుం బిగించాలని పలువురు పిలుపు ఇచ్చారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరిస్తున్న పాలకు లకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. అరుణ్ పిలుపునిచ్చారు. శ్యామల సెంటర్లో స్థూపం వద్ద అరుణ పతాకాన్ని సిఐటియు సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ ఆవిష్కరించారు. అనంతరం శ్యామలా సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా కోటగుమ్మం వరకు ప్రదర్శన నిర్వహించారు. తొలుత ఆంధ్ర పేపర్ లిమిటెడ్ వద్ద సిఐటియు పతాకాన్ని పేపర్ మిల్ యూనియన్ గౌరవాధ్యక్షులు టి.అరుణ్ ఎగరవేశారు. 10 కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజా థియేటర్ వద్ద బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలోనూ, జాంపేట రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోను, నందం గనిరాజు సెంటర్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోను, ఒఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్ వద్ద, హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద, సదరన్ డ్రగ్స్ పరిశ్రమ వద్ద, సర్వారాయ బాటిలింగ్ యూనిట్ వద్ద, అంగన్వాడి, ఆశా కార్మికులు, పంచాయతీ కార్మికులు, ఇరిగేషన్ ఉద్యోగులు, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్, ప్రైవేట్ హాస్పిటల్స్ ఎంప్లాయిస్ యూనియన్‌లతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సిఐటియు ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలిన వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎస్.మూర్తి, కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, ఉపాధ్యక్షులు కర్రి రామకృష్ణ, పి.తులసి, ఎన్.సత్తిరాజు, శారద, సునీత, అన్నామణి, హవేల, దుర్గ, నాగమణి, లక్ష్మి, రాధ, విద్యాసాగర్, ఎస్.వెంకటేశ్వరరావు, ఐ.సుబ్రమణ్యం, ఎన్.రాజా, మురళి, తాతారావు, భాస్కర్, వి.రాము, గోపాల్, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రరం శ్యామలా సెంటర్‌లో సభ

రాజమహేంద్రవరం ప్రజాశక్తి ఎడిషన్ కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. మేడే విశిష్టతను వివరించారు. మేడే స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్, ఐద్వా సీనియర్ నాయకులు టి.సావిత్రి, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు జెండాను ఆవిష్కరించారు. హార్లిక్స్ ఫ్యాక్టరీ ఆపరేటర్స్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కర్రి రామకృష్ణ, నాయకులు లాజర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పడాల రామకృష్ణ, రుద్ర రామకృష్ణ, కె.రంగారావు, సి. హెచ్.లక్ష్మణరావు, సిహెచ్.రామకృష్ణ, డి.నారాయణ, బి.వెంకటేశ్వరులు, జెపి పాల్గొన్నారు. ధవళేశ్వరంలోని ఎర్రకొండపైన పడాల రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. కర్రి రామకృష్ణ, వి.ప్యారీలింగం, కె.రంగారావు, ఆర్.రామకృష్ణ, సిహెచ్.రామకృష్ణ, డి.నారాయణ, డి.శ్రీను, ఎన్.సాయిప్రసాద్ పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామ్‌పురంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కె.ప్రకాష్ బాబు కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. అసిస్టెంట్ లేబర్ అధికారి టిఎస్.కార్తిక్ పాల్గొన్నారు.

నల్లజర్ల ప్రధాన కూడలిలో సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు ఆధ్వర్యంలో సీనియర్ కార్మిక నాయకుడు మన్యం భాస్కరరావు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని దూబచర్లలో అచ్యుత నాగరాజు, పోతవరంలో రాగోలు శ్రీనివాసరావు, అనంతపల్లిలో పాండ్రంకి సూరిబాబు, చోడవరంలో పి.త్రిమూర్తులు, తెలికిచర్లలో తెలగరెడ్డి శేషారావు, ఆవపాడులో అచ్యుత బాలాజీలు జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరంకి నాగు, బొంగు వీరభద్రం, సింగవరపు భాస్కరరావు, బోళ్ల పవన్, పెనుమాక కృష్ణారావు, ముద్దన రామలింగేశ్వరావు, శ్రీరామ శ్రీనివాసరావు, మార్గాని రామమాణిక్యం, రాచూరి శ్రీను, పదిమి ఆదినారాయణ, బొర్రా పెద్దిరాజు, బత్తిన కిరణ్ పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో తాడిపర్రు శ్రీసిద్ధి వినాయక భవన నిర్మాణ కార్మికుల సంఘం, మోర్త భవన నిర్మాణ కార్మికుల సంఘం, పలు గ్రామాలలో, ఆయా సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరవల్లి వెంకట సుబ్బారావు, పినిశెట్టి ప్రసాద్, అమ్మిన ప్రకాష్, ఎస్‌కె.వల్లి, చప్పిడి హనుమంతు, ఐసెట్టి విజయరాజు, అక్కిశెట్టి వీరేశ్వరరావు, దేవరపల్లి వినాయకుడు, అరిగెల సూరిపండు పాల్గొన్నారు.

పెరవలి ఎస్‌బిఐ ఎదురుగా ఉన్న ఎస్‌సి కమ్యూనిటీ హాల్ భవనంలో పూరెల్ల ధనరాజ్ అధ్యక్షతన కేకు కట్ చేశారు. ఎంపిపి కె.సీతారామ్‌ప్రసాద్, ఎ.కృష్ణారావు, పంపన వెంకటేశ్వరరావు, కిరణ్, కంతేటి సుబ్బారావు, గుబ్బల గంగాధర్ పాల్గొన్నారు.

తాళ్లపూడి సిఐటియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో జరిగిన వేడుకల్లో నాయకులు దూళ్ళ గోపాలం ఎర్రజెండాను ఆవిష్కరించారు. వై.నరసింహమూర్తి మాట్లాడారు. అనంతరం భావన నిర్మాణ కార్మికులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రక్కిలంక, పెద్దేవంలో కార్మికులు పతాకావిష్కరణ అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. పైడిమెట్ట గ్రామంలో మోటార్ వెహికల్ యూనిట్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి.

చాగల్లు మెయిన్ రోడ్డు వద్దనున్న సిఐటియు స్తూపం వద్ద జెండాను కంకటాల బుద్ధుడు ఆవిష్కరించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జెండాను ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు కోట సూర్యారావు ఆవిష్కరించారు. ఆఫీస్ వద్ద ఉన్న జెండాను బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షుడు తంగేళ్ల కొండయ్య ట్రెజరర్ కల్లేపల్లి తాతారావు జెండాను ఆవిష్కరించారు. బాటిలింగ్ యూనిట్ వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జెండాలను ఆవిష్కరించారు. కెకె.దుర్గారావు, ఆశ కార్మికుల రాష్ట్ర అధ్యక్షురాలు కె.పోచమ్మ, ఎస్‌కె.ఆదం, జి.సుబ్బారావు, బి.రమేష్, తంగెళ్ల కొండయ్య, కల్లేపల్లి తాతారావు, రామాంజనేయులు, మూర్తి పాల్గొన్నారు.

దేవరపల్లి సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్ జెండాను ఆవిష్కరించారు. టిపి లక్ష్మి అధ్యక్షతన సభ జరిగింది. మల్లిపూడి వెంకటలక్ష్మి, ఉండవల్లి కృష్ణారావు, పెనుమనేని సత్యనారాయణ, కె.రత్నాజీ, డి.వినాయక్, గుంటూరు వరలక్ష్మి, గుంటూరు రాజు, వేల్పూరు దుర్గారావు, పాముల శ్రీనివాస్, చిర్రా బాలరాజు, నీతి రాంబాబు, ఎం.రాంబాబు, లక్క శ్రీనివాసు, అయినపర్తి శ్రీనివాసరావు, వెంకట్రావు, కె.శివాజీ, ఎస్‌కె.మస్తాన్ పాల్గొన్నారు.

గోపాలపురం సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో, హమాలీల యూనియన్ నాయకుడు సిరికొండ వీర్రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఎస్‌కె.మస్తాన్ మాట్లాడారు. నాయకులు బేతాళ శ్రీనివాస్, సిఐటియు ఆశా వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్ ఐ.మేరీ, కార్యదర్శి రామ తులసి, భవన నిర్మాణ కార్మికులు ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ రాంబాబు, సిఐటియు సభ్యులు, ఆశ వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, లారీ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.


ఉండ్రాజవరంలో..


గోపాలపురంలో..


చాగల్లులో..


నల్లజర్లలో..


రాజమహేంద్రవరం ప్రజాశక్తి కార్యాలయంలో..


తాళ్లపూడిలో..



దేవరపల్లిలో..


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రధానాచార్యులు

ఆర్ట్స్ కళాశాలలో అవధానంపై కోర్స్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఆస్ట్రేలియాకు చెందిన తటపర్తి గురుకులం అవగాహన ఒప్పందంలో భాగంగా అవధాన కళాపరిచయం అనే వినూత్న అంతర్జాల సర్టిఫికెట్ కోర్స్‌ను తొలిసారి ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్‌కె బుధవారం ఆవిష్కరించారు. తెలుగు సాహిత్యాన్ని అభివద్ధి చేయడానికి, విద్యార్థుల్లో తెలుగు సాహిత్యాభిమానాన్ని పెంచడానికి, అవధాన కళను ప్రోత్సహించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి డిసెంబర్ 18 వరకూ వరకు ప్రతి శనివారం రెండు గంటల పాటు అంతర్జాల మధ్యమంలో 30 వారాలు ఈ కోర్స్ కొనసాగుతుందని, వయసుతో నిమిత్తం లేకుండా ఏ వయసు వారైనా ఈ అవధాన సర్టిఫికెట్ కోర్స్‌కు రూ.రెండు వేల రిజిస్టర్ చేసుకోవచ్చని, దరఖాస్తుకు ఆఖరి ఈ నెల 15వ తేదీ గడువు అని తెలిపారు.

సాపిరెడ్డి కుటుంబానికి చందన పరామర్శ

ప్రజాశక్తి-కడియం

మాత వియోగంతో బాధ పడుతున్న కడియపు సావరం మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు కుటుంబాన్ని బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ బుధవారం పరామర్శించారు. ముందుగా సాపిరెడ్డి చంద్రావతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూరిబాబు సోదరులు నాగేశ్వరరావు, త్రిమూర్తులు, ఆదికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎంఇఒ ఖాదర్‌బాబుకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి-చాగల్లు

ఎంఇఒ వి.ఖాదర్ బాబు ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. నేలటూరు సీతారామ కళ్యాణ మండపంలో బుధవారం ఎంఇఒ-2 శుభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఖాదర్‌బాబు దంపతులను ఎంఆర్‌సి సిబ్బంది, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఖాదర్‌బాబు సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.బుజ్జి, డివైఈఒ నారాయణ రావు. వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న జెసి

స్ట్రాంగ్ రూమ్‌లో జెసి పరిశీలన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

బొమ్మూరులోని వసతి గృహ భవనంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును బుధవారం జెసి తేజ్ భరత్ పరిశీలించారు. ఇవిఎంలు భద్ర పరిచిన భవనంలో విధుల్లో ఉన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. మే 3, 4 తారీఖుల్లో ఇవిఎంల కమీషనింగ్ కోసం నియమించిన గ్రామ సర్వేయర్లకు వారి బాధ్యత, పాత్రను వివరించి తగిన సూచనలు అందించారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్ల వారీగా బియు, సియు వివి పాట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా తెలిపారు. ర్యాండ మైజేషన్ ద్వారా అభ్యర్థుల సమక్షంలో నంబర్లను కేటాయించామన్నారు.ఆయన వెంట తహసీల్దార్ వైకెవి.అప్పారావు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్రజెండా

-కార్మిక వ్యతిరేక పార్టీలకు గుణపాఠం చెప్పాలి
-మేడే దినోత్సవంలో ప్రజా సంఘాల నేతల పిలుపు

మే డే దినోత్సవం సందర్భంగా ఎర్రజెండా రెపరెపలాడింది. జిల్లాలోని నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఎర్రజెండాలను ఆవిష్కరించి, మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మిక హక్కులను హరిస్తున్న పాలకులను తరిమికొట్టేందుకు మే డేను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలు సాగించాలని పలువురు పిలుపునిచ్చారు.



కాకినాడలో మేడే దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి పాల్గొని సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బేబీరాణి మాట్లాడుతూ 138 ఏళ్ల క్రితం చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం పోరాడి సాధించుకుంటే ఆ పోరాటంలో ఎందరో కార్మికులు అమరులయ్యారని అన్నారు. ఆ అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ మేడే అని గుర్తు చేశారు. ప్రస్తుతం పాలకులు 8 గంటల పని దినాన్ని మార్పు చేసి 12 గంటలు తీసుకురావాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం సహించేది కాదన్నారు. దోపిడి ప్రభుత్వాలను కూలదోచేసేందుకు మేడేను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిజిహెచ్‌లో మెస్ వర్కర్లు, మెడికల్ ఎంప్లాయిస్, క్లాప్ వాహన డ్రైవర్స్, మున్సిపల్ వాహన డ్రైవర్స్ సిఐటియు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, రమేష్ రవి, ఏడుకొండలు, శంకర్, నాయుడు, వాసు, పుష్పరాగం, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అలాగే యుటిఎఫ్ హోంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షురాలు నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు ఐ.ప్రసాదరావు, జిల్లా కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కాకినాడ మెడికల్ హోల్ సేల్ అండ్ రిటైల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ స్థూపం వద్ద జెండాను పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కోలా ఎల్లారావు, ప్రధానకార్యదర్శి పెద్దింశెట్టి వీర వెంకటసత్యనారాయణ, పెదిరెడ్డి సత్యనారాయణ, వడ్డాది వెంకట సత్య రమణరావు, పోలవరపు అప్పలరాజు, రేగాని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సిఐటియు కార్యాలయం వద్ద జరిగిన మేడే దినోత్సవంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాకినాడ కలెక్టరేట్ మీదుగా బాల చెరువు సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యురాలు ఎన్.ఈశ్వరి, ఎపిఎం ఎస్ఆర్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకట్రావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, స్వామి, వర్మ, కొప్పుశెట్టి సత్తిబాబు, పి కుమారస్వామి పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** ఐడిఎ, అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో మేడేను నిర్వహించారు. ఈ సందర్భంగా సభికులకు ఎలక్ట్రాల్ పేకిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డాక్టర్ అడ్డాల, అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ సిరాజ్, డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.అలాగే ఎపిఐఐసి కాలనీలో జరిగిన మేడే దినోత్సవంలో గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. ట్రస్ట్ ఛైర్మన్ అడబాల రత్న ప్రసాద్ సౌజన్యంతో మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనగేష్ పాల్గొన్నారు. అలాగే వలసపాకలు, వాకలపూడి, కొవ్వాడ, తమ్మవరం పంచాయతీల్లో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీను, గణపతి, గంగరాజు, వరలక్ష్మి, వీర వేణి, శ్రీను పాల్గొన్నారు. **కాజులూరు** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు పాల్గొని మాట్లాడారు..ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు కురుపూడి భూచక్రం, అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, ఎస్.మంగాదేవి, వై.మంగాదేవి, మహేంద్రవాడ రాధాకుమారి, సత్యవేణి, యానిమేటర్స్ అనంతలక్ష్మి, ఎం.పద్మ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** ప్రత్తిపాడు సిఐటియు ఆధ్వర్యంలో లారీ వర్కర్స్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కోన నాగేశ్వరరావు, బాబ్జి శివ, అంగన్‌వాడీ సెక్టార్ నాయకురాలు అల్లాడి లక్ష్మి, మరియా, అచ్చిరాజు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం జరిగింది. అలాగే ఏలేశ్వరంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు. **కిర్లంపూడి** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు, ఎఐటియుసి, సిపిఐ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు తెలగల జీవ, సిహెచ్.రత్నం, పడాల అప్పలరాజు, కాళ్ళ రమణ, పి. సావిత్రి, ఎం. సుభారత్నం, కె.శ్రీదేవి, బి.చక్రలక్ష్మి, బి.సూర్యా ఆదిలక్ష్మి పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక నండూరి ప్రసాదరావు భవనం నుంచి కార్మికులు మేడే దినోత్సవ ర్యాలీ జరిగింది. బస్టాండ్ సెంటర్ వద్ద సిఐటియూ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్న, రమా ప్రభ, ప్రజా సంఘాల నాయకులు విజయ శాంత, కె.రాజు, కె.నాగేశ్వరరావు, విశ్వ నాథం, వీరబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే గొల్లప్రోలులో పాత బస్టాండు సూర్యుడు చెరువ వద్ద మేడేను ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రామిక మహిళ నాయకులు జిల్లా అధ్యక్షురాలు డి పద్మ, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.ఏసమ్మ, గొల్లప్రోలు మండల సిఐటియు నాయకులు ఒ.నందీశ్వరుడు, సిఐటియు జెండా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తులసి, సత్యవతి, వెంకటలక్ష్మి, ప్రభావతి, రమణ పాల్గొన్నారు. అలాగే మల్లాం గ్రామంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కె సింహాచలం, కె.నాగవెంకట లక్ష్మి, విజయబాబు, చిన్ని,అబ్బాయి, సత్యనారాయణ పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** స్థానిక ఊర చెరువు సెంటర్లో మేడే దినోత్సవాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎండపల్లి జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జెండా ను సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరావు, కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు సిహెచ్.సాంబ శివకుమార్, ఎం.లక్ష్మి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట** మండల సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రాంతాల్లో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్థానిక భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం నుంచి బళ్ల మార్కెట్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు కార్యాలయం మండల అధ్యక్షులు బాలం శ్రీనివాస్, 29వ వార్డులో ఉపాధ్యక్షులు కరణం ప్రసాదరావు, ఐఎంఎల్ డిపో వద్ద అధ్యక్షులు బుర్రే ఆదినారాయణ, వాటర్ ట్యాంక్ వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ప్రకృతి ఈశ్వరరావు, భాస్కర్ నగర్‌లో కోనా రాంబాబు, 30 వ వార్డులో కరణం శ్రీనివాసరావు, వాటర్ ట్యాంక్ వద్ద కరణం గోవిందరాజు, లారీ స్టాండ్ రోడ్ కరణం సత్యనారాయణ, బల్ల మార్కెట్ సెంటర్ బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు పెనుపోతుల సత్తిబాబు, సంగీత రావు పేట విష్ణు, రిక్షా స్టాండ్ చిన్న సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఎఐటియుసి ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. **పెద్దాపురం** సిఐటియు ఆధ్వర్యంలో యాసలపు సూర్యారావు భవనం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా సినిమా సెంటర్ వరకూ మే డే ప్రదర్శన నిర్వహిం చారు. యాసలపు సూర్యారావు భవనం వద్ద ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూని యన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, సినిమా సెంటర్‌లో పాండవ గిరి పెయింటింగ్ యూనియన్ నాయకులు నీలం శ్రీను, పాసిల వీధిలో తైనాల శ్రీను, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద టిఎల్.పద్మావతి, కొత్తపేటలో గడిగట్ల సత్తిబాబు, మున్సిపల్ కార్యాలయం వద్ద వర్రె గిరిబాబు, అలాగే పలుగ్రామాల్లో సిఐటియు జెండాలను పలువురు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, సూరి బాబు, శ్రీనివాస్, జాగారపు కుమారి, భవాని, అప్పారావు, రామారావు, రమణ, భూసారి శ్రీను, సత్యవతి, కృష్ణ, వీర్రాజు, రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని ఆంజనేయ స్వామి గుడిసెంటర్లో సిఐటియు మండల నాయకులు దాడి బేబీ అధ్యక్షతన జరిగిన మే డే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, గడిగట్ల సత్తిబాబు, చింతల సత్యనారాయణ పాల్గొన్నారు. కళాకారులు వీర్రాజు, కృష్ణ, సత్యనారాయణ, రాంబాబు, నాగు బందం కార్మిక గీతాలు ఆలపించారు. **తాళ్లరేవు** మండల సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, స్కీం వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, కొబ్బరి, ఒలుపు దింపు కార్మికులు, పంచాయతీ కార్మికులు మేడే పతాకాలను ఘనంగా ఆవిష్కరించి మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, నాయకులు దుప్పి అదృష్టదీపుడు, మందనక్క తణుకురాజు, విప్పర్తి శ్రీనివాసరావు, పులపకూర గోపాలకృష్ణ, వళ్ళు రాజబాబు, తదితరులు పాల్గొన్నారు. **గండేపల్లి** గండేపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం వద్ద అధ్యక్షులు యరకరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన మేడే దినోత్సవంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఇ.చంద్రావతి పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడనుండి జాతి రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల అధ్యక్షులు లలిత దివ్య, అంగన్‌వాడీ అధ్యక్షురాలు రాజేశ్వరి, భవన్ నిర్మాణ కార్మికులు నియమాల ధర్మరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు. **కరప** మండల సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ నుంచి స్థానిక రెవెన్యూ కార్యాలయం వరకూ మేడే దినోత్సవ ర్యాలీ జరిగింది. సిఐటియు మండల అధ్యక్షులు కె సురేష్ జెండాను ఆవిష్కరించారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల భవనం వద్దకు జెండాను కార్మికులు నక్కా సత్తిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీరవేణి, రాంప్రసాద్, భవాని, శ్రీపాదం వరలక్ష్మి, ఎం భవాని, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** తుని, కోటనందూరు మండలాల్లో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తుని పట్టణంలో సిఐటియు మండల కార్యదర్శి నక్కెళ్ళ శ్రీనివాస్, కోటనందూరులో సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె పద్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ, భవన కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ, లీల, శ్రీదేవి, ఈశ్వరి, అప్పల నరస,పాల్గొన్నారు



పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల కార్మికులు



పిఠాపురంలో సిఐటియు జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కార్మికులు



సామర్లకోటలో మేడే దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకుల, కార్యకర్తలు

ప్రచారంలో జబర్దస్త్ ఫేమ్ సుధీర్, గెటప్ శ్రీను

ప్రజాశక్తి - పిఠాపురం

రాబోయే ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గ ఎంఎల్ఎగా పవన్ కోసం జబర్దస్త్ ఫేమ్ సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాదగయను, శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో పవన్ కళ్యాణ్ మద్దతుగా ప్రచార నిర్వహించామని, ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజలను స్పందన చూస్తుంటే పవన్ గెలుపు తథ్యమన్నారు. తాము మొదట నుంచి మెగాస్టార్, పవర్ స్టార్ అభిమానులం అని స్టార్స్‌గా ప్రచారం నిర్వహించడం లేదని కేవలం పవన్ అభిమానులుగా మాత్రమే వచ్చి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. పవన్ ఎటువంటి పదవులు లేనప్పుడే ప్రజల కష్టనష్టాల్లో తోడున్నారని, అటువంటి వ్యక్తి పదవుల్లో ఉంటే ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. ఆ నమ్మకంతోనే తాము పవన్‌కు మద్దతుగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, సూరవరపు కృష్ణార్జున రావు, డాక్టర్ సునీత పాల్గొన్నారు.



శ్రీవల్లభ మహా సంస్థానంలో పూజలు నిర్వహిస్తున్న సుధీర్, గెటప్ శ్రీను

రోడ్ షోలో ఆకట్టుకున్న సినీ హీరో వైష్ణవ్ తేజ్

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మా ముద్దుల మామయ్యను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని మెగా హీరో వైష్ణవ తేజ్ ఓటర్లను కోరారు. బుధవారం జనసేన పార్టీ పిఠాపురం నియోజ కవర్గ అభ్యర్థి పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా ఆయన మండలంలోని కొండవరం, ఇసుకపల్లి, నాగులపల్లి, రమణక్క పేట, కోనపాపేట, మూలపేట, ఉప్పాడ, కొత్తపల్లి మీదగా రోడ్ షో నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. విశాలమైన జీవితాన్ని వదులు కుని ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ప్రజల కోసం కష్టపడుతున్న మావయ్య కళ్యాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ర్యాలీలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



రోడ్ షోలో పాల్గొన్న వైష్ణవ తేజ

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక రమణయ్యపేట మార్కెట్ వద్ద కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని క్లబ్బు అధ్యక్షురాలు వెంకట దుర్గావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దప్పిక తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. బాటసారులకు చలివేంద్రాలు ఊరట నిస్తాయని అన్నారు. తమ క్లబ్ తరఫున 41 రోజులు పాటు మజ్జిగను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు లక్ష్మీ సజన, మోహిని, మాధవి, దీపిక పాల్గొన్నారు.

వేగంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కాకినాడ సిటీ ఆర్ఒ జె.వెంకటరావు ఆదేశించారు. బుధవారం ఆయన శారదాదేవి ఆలయ ప్రాంతంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ నియోజకవర్గంలోని 234 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్లకు స్లిప్పుల పంపిణీ జరుగుతోందన్నారు. ఈనెల 8వ తేదీ లోపుగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

నిబంధనలు అందరూ పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల నియమ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని సాధారణ ఎన్నికల పరిశీలన అధికారి రాజేష్ జోగ్‌పాల్ అన్నారు. బుధవారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఒ జె.సీతారామారావు, డిఎస్‌పి పి.లతాకుమారి అధ్యక్షతన పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో సమావేశం జరిగింది.

నేడు హోమ్ ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి)

అనపర్తి ఏడుకొండలు, జుత్తుగ శ్రీనివాసరావు, సత్తిరాజు, గుండుబోగుల శ్రీనివాస్, సిహెచ్.కిరణ్ కుమార్, నాగదేవి, మహాలక్ష్మి, వాసు, సాహిత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మేడే పతాకాన్ని ప్రజా సంఘాలతరువాత ఎక్కడా ఓటు వేసే అవకాశం లేదు. కావున హోమ్ ఓటింగు కోసం అంగీకారం తెలియజేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించు కోవాలని అధికారులు సూచించారు. అనపర్తి నియోజక వర్గంలో 85 ప్లస్ 186 , దివ్యాంగులు 222 మంది ఓటర్లు ఉండగా ఓటింగు బందాలు 21 సిబ్బంది 147 మంది విధులు నిర్వర్తించనున్నారు. రాజానగరం నియోజక వర్గంలో 85 ప్లస్ ఓటర్లు 33 మంది,దివ్యాంగులు ఓటర్లు 67 మంది ఉన్నారు. ఓటింగు 7 బృందాలు , సిబ్బంది 35 మంది విధులు నిర్వర్తించనున్నారు. రాజమండ్రీ సీటి నియోజక వర్గలో 85 ప్లస్ ఓటర్లు 142 మంది కాగా ,దివ్యాంగులు ఓటర్లు 65 మంది ఉన్నారు.10 హోమ్ ఓటింగు బృందాలు, సిబ్బంది 40 మంది విధులు నిర్వర్తించనున్నారు.రాజమండ్రి రూరల్ నియోజక వర్గలో 85 ప్లస్ ఓటర్లు 51 మంది, దివ్యాంగులు ఓటర్లు 56 మంది ఉన్నారు. 5 బందాలు , సిబ్బంది 30 మంది విధులు నిర్వర్తించనున్నారు.కొవ్వూరు నియోజక వర్గంలో 85 ప్లస్ ఓటర్లు 66 మంది,దివ్యాంగులు ఓటర్లు 66 మంది కాగా ఓటింగు 8 బృందాలు , సిబ్బంది, 40 మంది విధులు నిర్వర్తించనున్నారు. నిడదవోలు నియోజక వర్గంలో 85 ప్లస్ ఓటర్లు130 మంది, దివ్యాంగులు ఓటర్లు145 మంది కాగా 12 బందాలు , సిబ్బంది 72 మంది విధులు నిర్వర్తించనున్నారు. గోపాలపురం నియోజక వర్గలో 85 ప్లస్ ఓటర్లు 40 మంది, దివ్యాంగులు ఓటర్లు37 మంది కాగా 6 బందాలు , సిబ్బంది 36 మంది విధులు నిర్వర్తించనున్నారు.

అంతటా ఉత్సాహమే..

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారెం వెంకటేశ్వరరావు తదితరులు హాజరై మాట్లాడారు. 8 గంటల పని విధానం సాధన కోసం చికాగో కార్మికులు చేసిన కార్మికోద్యమాన్ని గుర్తు చేశారు.. నేటి పాలకులు ఈ విధానానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని ఎదుర్కొనేందుకు కార్మికులంతా సమైక్య ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

`This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of pole.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 / 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate **CHINA RAJAPPA NIMMAKAYALA**
Dr.No.2-258/1, Opp: Medicover Hospital,
Atchampeta Village, Samalkota Mandal,
Kakinada District,
Andhra Pradesh- 533 005

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent Candidate should write "Independent" here)

Name of Election :**Legislative Assembly, Andhra Pradesh**

*Name Constituency :**39- PEDDAPURAM ASSEMBLY CONSTITUENCY**

I, **CHINA RAJAPPA NIMMAKAYALA** (Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents;

a)	FIR No. with name and address of Police Station concerned	**FIR No. 41/2023 of Biccavolu PS**	**FIR No. 161/2022 of Amadalavalasa PS**	**FIR No. 162/2022 of Amadalavalasa PS**
(b)	Case No. with Name of the Court	**Crime No. 41/2023 of AJFCM COURT, Anaparthi**	**Crime No. 161/2022 of AJFCM COURT Amadalavalasa**	**Crime No. 162/2022 of AJFCM COURT Amadalavalasa**
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section……. of IPC, etc.).	**U/Sec 143,353 R/W34 IPC**	**U/Sec 188, 34, 341 IPC**	**U/Sec 151 CRPC**
(d)	Brief description of offence	**Unlawful Assembly**	**Disobedience Criminal Intimidation.**	**Arrest to prevention of commission of cognizable offence.**
(e)	Whether charges have been framed (mention YES or NO)	**NO**	**NO**	**NO**
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	**Not Applicable**	**Not Applicable**	**Not Applicable**
(g)	Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	**NO**	**NO**	**NO**

a)	FIR No. with name and address of Police Station concerned	**FIR No. 277/2022 of Undi PS**	**FIR No. 354/2022 of Prakash nagar PS Rajamahendravaram**	**FIR No. 276/2022of Undi PS**
(b)	Case No. with Name of the Court	**Cr.No.277/2022 AJFCM Bhimavaram**	**Cr.No.354/2022 AJFCM Rajamahendravaram**	**Cr.No.276/2022 AJFCM Bhimavaram**
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section……. of IPC, etc.).	**U/Sec. 188, 341, 143, R/W 149 IPC**	**U/Sec. 151 Cr.P.C.**	**U/Sec 188, 341, 353, 332, 143, 144, 147, 148 R/W 149 IPC U/Sec. 32 of Indian Police Act 1861 of Undi Police Station, W.G. Dist.**
(d)	Brief description of offence	**Disobedience causes obstruction.**	**Arrest to prevention of commission of cognizable offence.**	**Disobedience causes obstruction of public servant & etc**
(e)	Whether charges have been framed (mention YES or NO)	**NO**	**NO**	**NO**
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	**Not Applicable**	**Not Applicable**	**Not Applicable**
(g)	Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	**NO**	**NO**	**NO**

a)	FIR No. with name and address of Police Station concerned	**FIR No. 104/2021 of Kotananduru PS**	**FIR No. 215/2021 of Port PS, Kakinada**	**FIR No. 46/2020 of Visakha Port PS**
(b)	Case No. with Name of the Court	**Crime No. 104/2021 of AJFCM, Tuni**	**Crime No. 215/2021 of 6th AJFCM, Kakinada**	**Crime No. 46/2020 of 7th Metropolitan Magistrate Court Visakhapatnam**
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section……. of IPC, etc.).	**Cr.No.104/2021 U/Sec. 188, 269, 270 IPC**	**Cr.No.215/2021 U/Sec. 447 R/W 34 IPC**	**Cr.No.46/2020 U/Sec. 151 Cr.P.C.**
(d)	Brief description of offence	**Disobedience causes obstruction etc.**	**Criminal Trespass**	**Arrest to prevention of commission of cognizable offence.**
(e)	Whether charges have been framed (mention YES or NO)	**NO**	**NO**	**NO**
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	**Not Applicable**	**Not Applicable**	**Not Applicable**
(g)	Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	**NO**	**NO**	**NO**

a)	FIR No. with name and address of Police Station concerned	**FIR No. 221/2020 of Korukonda PS**	**FIR No. 230/2020 of Thondangi PS**	**FIR No. 63/2012 of Gokavaram PS**
(b)	Case No. with Name of the Court	**Crime No. 221/2020 of 4th AJFCM Rajamahendravaram**	**Crime No. 230/2020 of AJFCM, Tuni**	**Crime No. 63/2012 of 1st AJFCM Rajamahendrav-aram**
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section……. of IPC, etc.).	**Cr.No.221/2020 U/Sec. 143, 353, 188, 269, 270 R/W 34 IPC and Sec.2, 3, 4 of ED Act**	**Cr.No.230/2020 U/Sec. 188, 506, 114, 494 R/W 511 R/W 34 IPC, 3(2) (va) SCST PO Act, 51 (b) Disaster Management Act (DM Act 2005) etc.,**	**Cr.No.63/2012 U/Sec. 151 Cr.P.C.**
(d)	Brief description of offence	**Unlawful Assembly outbreak of Covid 19 Epidemic Disease**	**Disobedience causes obstruction**	**Arrest to prevention of commission of cognizable offence.**
(e)	Whether charges have been framed (mention YES or NO)	**NO**	**NO**	**NO**
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	**Not Applicable**	**Not Applicable**	**Not Applicable**
(g)	Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	**NO**	**NO**	**NO**

a)	FIR No. with name and address of Police Station concerned	**FIR No. 186/2012 of Sarpavaram PS, Kakinada**	**FIR No. 47/2011 of Katrenikona PS**	**FIR No. 98/2011 of Amalapuram Town PS**
(b)	Case No. with Name of the Court	**Crime No. 186/2012 of 6th AJFCM kakinada**	**Crime No. 47/2011 JFCM Mummidivaram**	**Crime No. 98/2011 JFCM Amalapuram**
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section……. of IPC, etc.).	**U/Sec. 151 Cr.P.C.**	**U/Sec. 151 Cr.P.C.**	**U/Sec. 151 Cr.P.C.**
(d)	Brief description of offence	**Arrest to prevention of commission of cognizable offence.**	**Arrest to prevention of commission of cognizable offence.**	**Arrest to prevention of commission of cognizable offence.**
(e)	Whether charges have been framed (mention YES or NO)	**NO**	**NO**	**NO**

మిగతా 10లో

పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ అమలు

ప్రజాశక్తి-అమలాపురం

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను నిష్పక్షపాతంగా, ప్రతి ప్రక్రియను పారదర్శకం గా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి జిల్లా లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఎన్నికల సాధారణ పరిశీలకులు సమక్షంలో జిల్లాలో ఉన్న 1644 పోలింగ్ కేంద్రాలకు ర్యాండమైజేషన్ ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్లను ఆయన ఎంపిక చేశారు బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశపు హలులో సాధా రణ ఎన్నికలకు సంబంధించి ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పోలింగ్ కేంద్రాలకు కేటాయింప పై ర్యాండమైజేషన్ ప్రక్రియను కంప్యూ టర్ ద్వారా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీరియల్ నెంబర్లను కూడా రాజకీ య ప్రతినిధులకు అందజేస్తామని తెలిపారు. వాటి ఆధారంగా రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పై విచారణ చేయవచ్చునని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను ఆయన నివత్తి చేశారు. ప్రతి ప్రక్రియను మార్గ దర్శకాలకు లోబడి నిర్వహిస్తూ జిల్లాలో స్వేచ్ఛాయుతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు అన్ని జాగ్రత్తలు మెలకువలు పాటిస్తున్నామని వెల్ల డించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 15 ,31,410 ఓటర్లులో ఉండగా వీటిలో పురుష ఓటర్లు 7,59,104 మంది కాగా, స్త్రీ ఓటర్లు 7,72,285 మంది ఉన్నారని తెలిపారు. అదే విధంగా ట్రాన్స్ జెండర్స్ 21మంది ఉన్నారన్నారు. సర్వీస్ ఓటర్లు 25 మంది ఉన్నారని 18-19 మధ్య వయస్సు గల ఓటర్లు17,450 వరకు ఉన్నారని తెలిపారు. వికలాంగ ఓటర్లు 8,344 మంది ఉన్నారన్నారు. కార్యక్రమంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు, రాజేశ్వర్ గోయల్ ఐఏఎస్, పరదీప్ కుమార్ ఐఏఎస్, వ్యయ పరిశీ లకులు సుమిత్ దాస్ గుప్తా ఐఆర్ఎస్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, వైసిపి తరపున సంసాని నాని, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు, మెట్ల రమణబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పవన్ సూర్య, బిఎస్పి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

9వ పేజీ తరువాయి

ఇవిఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రారంభం

ముమ్మిడివరం సార్వత్రిక ఎన్నికల్లో కీలక ప్రక్రియ అయిన ఇవిఎంల రెండో దశ ర్యాండమైజేషన్ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు మరియు పోటీ చేసే అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల పరిశీలకులు ప్రదీప్ కుమార్ ఐఆర్ఎస్ మరియు రిటర్నింగ్ అధికారి మదన్ మోహన్ సమక్షంలో స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని మూడవ అంతస్తు నందు భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటాయించిన రెండో దశ ర్యాండ మైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.

పోలింగ్ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు కీలకం

సాధారణ పరిశీ లకులు రాజేశ్వర్ గోయల్

ప్రజాశక్తి-అమలాపురం

పోలింగ్ ప్రక్రియ నిర్వహ ణలో సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్రని, ప్రక్రియ అంతటి పై నిఘా ఉంచాలని సాధారణ పరిశీ లకులు రాజేశ్వర్ గోయల్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు వివిధ బ్యాంకులకు చెంది సూక్ష్మపరిశీలకులు గా నియమింపబడ్డ వారికి శిక్షణ కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీ లకులు రాజేశ్వర్ గోయల్ మాట్లాడు తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని అటువంటి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కొనేలా భరోసా ను ఓటర్లకు కల్పించాలని అన్నారు. గత అనుభవాన్ని జోడిస్తూ ఒక లొకేషన్ లో రెండు మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్నయెడల ఒకరే సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. జిల్లా ఎన్నికల అధి కారి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. పారద ర్శకంగా స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కునే రీతిలో ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కోరారు. ఎన్నికల ప్రక్రియ పట్ల ఓటర్లలో ప్రజల్లో నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత వీరిపై ఉంద న్నారు. సూక్ష్మ పరిశీలకుల విధులు, నిబంధనలను వివరించారు. జిల్లా లోని సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు నిబంధనలకు అనుగుణంగా ఎన్నిక ప్రక్రియ సక్రమంగా జరిగేలా అన్ని కోణాలలో పరిశీలిస్తా రన్నారు ఈ పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీల కులతో పాటుగా అదనంగా వెబ్ కాస్టింగ్ వీడియో రికార్డింగ్ కూడా చేస్తారని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తాము పరిశీలించిన విషయాల రిపోర్టు ఆధారంగా రీపోలింగ్కు కూడా ఆదేశాలను జారీ చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా పరిశీల కులు నిర్వహించే స్క్రూటినీలో సూక్ష్మ పరిశీలకుల రిపోర్టుల ఆధారంగానే నిర్ణయాలు ఉంటా యని తెలిపారు. వీరు కూడా పోలింగ్ సిబ్బందితో పాటు ముందు రోజు రాత్రే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. ఉదయం 5.30 గంటలకు జరిగే మాక్ పోల్ నుంచి, ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకూ వీరు అక్కడే తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ, పిఒలు, సెక్టార్ అధికారుల విధుల పట్ల కూడా సూక్ష్మ పరిశీల కులకు పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ సూక్ష్మ పరిశీలకులకు ఫొటో గుర్తింపు కార్డ్ ఎంట్రీ పాస్ ఇవ్వబడు తుందని పోలింగ్ సిబ్బంది తోపాటు రిసెప్షన్ కేంద్రానికి తప్పని సరిగా రావాల్సి ఉంటుందన్నారు. వెబ్ క్యాస్టర్లు, వీడియో గ్రాఫర్లను సూక్ష్మ పరిశీలకులు గమనిం చాలన్నారు. పోలింగ్ కేంద్రంలో హామీ ఇవ్వబడిన కనీస సౌకర్యాల లభ్యతను తనిఖీ చేయా లన్నారు. జిల్లా ఎన్నికల శిక్షణ ల నోడల్ అధికారి శివ శంకర్ ప్రసాద్, మాస్టర్స్ ట్రయినీ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సీ విజిల్ ఫిర్యాదులపై సత్వర చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ సి విజిల్ యాప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా పౌరుల నుంచి ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం ఏప్రిల్ 30వ తేదీన 23 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో 5 ఫిర్యాదులు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించినది కాదని ధవీకరించామన్నారు. మిగిలిన 18 ఫిర్యాదులలో 4 వంద నిమిషాల్లో పరిష్కరించామని సిపిఒ వెంకటేశ్వర్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా మార్చి నెల 16 వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి 582 ఫిర్యాదులు రాగా వాటిలో 112 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమా వళికి సంబంధించినవి కావని ధ్రువీకరించామ న్నారు. మిగిలిన ఫిర్యా దులు 470 ఉండగా వాటిలో 100 నిమిషా ల్లోపు 432 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగి లిన 38 ఫిర్యాదులను వంద నిమిషాలు పైబడిన తర్వాత పరిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి ద్వారా జిల్లాకు సంబంధించి మార్చి నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు 44 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వెలగపూడి నుంచి అందాయని, వీటిలో 33 ఫిర్యాదు లను పరిష్కరించామని11 ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎంఎల్ఎ రాజా

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి- సీతానగరం

ఎంఎల్ఎ జక్కంపూడి రాజా సమక్షంలో బుధవారం పలువువురు వైసిపిలో చేరారు. చినకొండేపూడి గ్రామానికి చెందిన 30 మంది, చీపురుపల్లి గ్రామం నుండి 20 మంది, అచ్చయ్యపాలెం గ్రామం నుండి 25 మందికి ఎంఎల్ఎ జక్కంపూడి రాజా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జక్కంపూడి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజానగరం నియోజవర్గంలో గడిచిన ఐదేళ్ల కాలంలో రూ.1,773 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు, రూ.1,377 కోట్లతో సంక్షేమ పథకాలను ప్రజలు అందించినట్టు చెప్పారు. వైసిపి అమలు చేస్తున్న సంక్షేమం పథకాల పట్ల ఆకర్షితులై, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్యకర్తలు కూడా వైసిపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ కోసం పూర్తి ఏర్పాట్లు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల ప్రక్రియలో కీలకమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా 1,306 మంది ఓటర్లకు హోమ్ ఓటింగు ప్రక్రియ కోసం క్షేత్ర స్థాయిలో మే 2వ తేదీన ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునేలా కార్యచరణ చేసినట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు హోమ్ ఓటింగ్ కోసం జిల్లాలో మే 2వ తేదీ, మే 8వ తేదీల్లో హోమ్ ఓటింగ్ కోసం రిటర్నింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు. దీనిలో భాగంగా 85 ప్లస్ కేటగిరీల్లో 648, పిడబ్ల్యుడి కేటగిరీలో 658 మంది 'ఫారం12డి' అందజేసినట్టు తెలిపారు. హోమ్ ఓటింగు ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 69 రూట్స్ ద్వారా ఆయా ఎన్నికల సిబ్బంది తొలి విడతగా మే 2వ తేదీన, మిగిలిన వారికి రెండో విడతగా మే 8వ తేదీన ఓటు వేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఒక వేళ రెండు సందర్భాల్లో ఓటు హక్కును వినియోగించుకోని ఎడల మే 13న ఓటు వేసే అవకాశం ఉండదని తెలిపారు. కావున హోమ్ ఓటింగ్ కోసం అంగీకారం తెలియజేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

టిడిపి పరిశీలకునిగా షేక్ మీరాసాహెబ్

ప్రజాశక్తి-నల్లజర్ల

తనపై రాష్ట్ర టిడిపి అధిష్టానం ఉంచిన బాధ్యతను తూచ తప్పకుండా పాటిస్తానని పార్టీ కోసం తన సాయి శక్తులా ఏ పని చేస్తానని రాష్ట్ర టిడిపి కార్యదర్శి షేక్ మీరాసాహెబ్. అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉంగుటూరు పరిశీలకులుగా పని చేస్తున్న తనను ఏలూరు పరిశీలకులుగా అధిష్టానం నియమించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారికి ఏ ప్రాంతమైనా స్వస్థలంగా భావించి పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

విద్యా కానుక స్టాక్ పాయింట్ల పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామని డిఇఒ కె.వాసుదేవరావు అన్నారు. బుధవారం గోపాలపురం జెడ్‌పి హైస్కూల్లో విద్యా కానుకుల కిట్లు భద్రపరిచే స్టాక్ పాయింట్లను డిఇఒ వాసుదేవరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి మండలంలోని విద్యార్థులకు విద్యా కానుక కిట్లు అందించేందుకు వాటిని భద్రపరిచేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా స్టాక్ పాయింట్లను పరిశీలించినట్లు తెలిపారు. విద్యా కానుకలో ఏడు రకాల కిట్లతో మండలంలో 5,400 ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని, మండల విద్యాశాఖ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలో 70 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన 10 ఫలితాల్లో జిల్లాలో 83 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది 13 శాతం ఉత్తీర్ణత పెరిగినట్లు తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణ సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సప్లిమెంటరీ ఫీజు మే 23 తేదీ వరకు పెనాల్టీతో ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట సిఎంఒ కె.శ్రీనివాసరావు, ఎఎంఒ డి.గౌరీ శంకర్, ఎం.నరసింహారెడ్డి, ఎంఇఒ ఎ.మహేశ్వరావు, హెచ్ఎం పి.సోమశేఖర్, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న డిఇఒ వాసుదేవరావు

వైసిపి ఎంపీ అభ్యర్థికి ఎల్ఐసి వినతి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

వైసిపి రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ను ఎల్ఐసి ఉద్యోగుల సంఘం సభ్యులు బుధవారం కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. జీవిత బీమా పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీలపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జిఎస్‌టి తగ్గించాలని, జీవిత బీమా రంగం పూర్తి స్థాయిలో ప్రభుత్వ రంగంలో కొనసాగడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని, జీవిత బీమా పాలసీల ప్రీమియంపై ప్రత్యేక ఆదాయ పన్ను రాయితీలు కల్పించడం ద్వారా ఎక్కువ మంది ప్రజలు బీమా పాలసీలు తీసుకుని పొదుపు చేసేలా బీమా రక్షణ పొందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సల్ పెన్షన్ పథకం ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, నాలుగు సాధారణ ప్రభుత్వ బీమా రంగ సంస్థలను కలిపి వేయాలని, అందులో ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం 30 శాతం వరకూ పెంచాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు గుబ్బల రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, నాయకులు పి.సాయిబాబా, పిఎస్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.



గూడూరు శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎల్ఐసి నాయకులు



భవన నిర్మాణ కార్మికులతో దుర్గేష్

భవన కార్మికులతో దుర్గేష్ సమావేశం

ప్రజాశక్తి - నిడదవోలు

భవన నిర్మాణ కార్మికులు మనసుపెట్టి ఎలాగైతే ఒక అందమైన భవనాన్ని నిర్మిస్తారో, రాజకీయ నాయకులు కూడా చిత్తశుద్ధితో అవినీతికి తావివ్వకుండా ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఉంటే ఒక అందమైన సమాజాన్ని నిర్మించవచ్చని జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులో కాపు కళ్యాణ మండపంలో మేడే సందర్భంగా కందుల దుర్గేష్ అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి సొమ్మును ఇతర పథకాలకు మళ్లించారన్నారు. కార్మికులకు ఈ నిధి నుంచి వచ్చే బీమా, ఆర్థిక భరోసాను దూరం చేసి సిఎం వైఎస్.జగన్ కార్మికులకు ద్రోహం చేశారన్నారు. జనసేన పార్ట్టీ అధినేత పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడి, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్న సమయంలో డొక్కా సీతమ్మ పేరుతో భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులతో భోజన సదుపాయం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త బివిఎస్ఎన్.ప్రసాద్, చల్లపల్లి శ్రీనివాస్, రంగా రమేష్, పోలిరెడ్డి వెంకటరత్నం పాల్గొన్నారు.

ఐదుగురు వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెం సచివాలయంలో ఐదుగురు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఎన్.బుజ్జి తెలిపారు. వారి వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేసినట్లు వారు పేర్కొన్నాట్టు ఎంపిడిఒ తెలిపారు.

మత్స్యకారుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - యు కొత్తపల్లి

వైసిపి ఆధ్వర్యంలో మత్స్యకార ఆత్మీయ సమావేశం ఉప్పాడ గ్రామంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ ఉమ్మిడి మేరీ, అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మోపిదేవితోపాటు, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎ పెండెం దొరబాబు, వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, వైసిపి పిఠాపురం అభ్యర్థి వంగా గీతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ తీరప్రాంతాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించిందన్నారు. తీర ప్రాంత గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే ఎంపీ అభ్యర్థి సునీల్, పిఠాపురం ఎంఎల్ఎ అభ్యర్థి వంగా గీతను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకుడు జానకిరామ్, వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, రావు చిన్నారావు, అబ్బిరెడ్డి భవన్ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో జ్యోతుల నెహ్రూ ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన గోకవరం మార్కెట్‌ను అధ్వాన స్థితికి తీసుకొచ్చిన ఘనత వైసిపికే దక్కుతుందని టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం గోకవరంలో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరం మార్కెట్‌ను వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పూర్తిగా ప్రభుత్వం బాధ్యత తీసుకొని చిరు వ్యాపారులపై భారం పడకుండా, ప్రజలకు అన్ని సౌకర్యాలతో మార్కెట్‌కు పూర్వవైభవాన్ని తీసుకు వస్తామన్నారు.

చాగల్లులో ఎంఎల్ఎ తలారి, గూడూరి

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లులో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, వైసిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదరికాన్ని జగన్ పాలనలో 12 శాతం నుంచి 4.45 శాతానికి తగ్గించారని అన్నారు. రాష్ట్రానికి 150 పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. సచివాలయం వ్యవస్థ ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. ఈ ర్యాలీలో రాజానగరం పరిశీలకులు కవురు శ్రీనివాస్, తగరం సురేష్ బాబు, మల్లేశ్వరరావు, చాగల్లు ఎంపిపి మట్టా వీరాస్వామి, గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఉన్నమట్ల విజయ పాల్గొన్నారు.

కానూరులో కందుల దుర్గేష్..

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరు అగ్రహారంలో జనసేన నిడదవోలు అభ్యర్థి కందుల దుర్గేష్, టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు, సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటికాల శ్రీను, పిప్పర రవి, అబ్బిశెట్టి సత్తిరాజు, దాసంనాయుడు, హనుమంతు సుబ్రహ్మణ్యం, హరిదాసు చిన్నా, దాసం మాణిక్యం, పెన్మత్స మధు, జయరాజు, బొడ్డు రామాంజనేయులు, జన్ని బ్రహ్మన్న, నల్లాకుల వెంకటేశ్వరరావు, వాకలపూడి వీర్రాజు పాల్గొన్నారు.

పోతవరంలో కూటమి నాయకులు..

ప్రజాశక్తి-నల్లజర్ల

పోతవరం, సుభద్రపాలెంలో టిడిపి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు, జెడ్‌పి మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, గ్గబాటి హితేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాటి వెంకటరాజుకు పలువురు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి సతీష్, జమ్ముల వీర వెంకట సతీష్, ఎలమాటి శ్రీనివాసరావు, కల్లూరి రాజేష్, యద్దనపూడి బ్రహ్మరాజు, ఏలేటి సత్యనారాయణ, మండ శ్రీను, పిచ్చుకల ధర్మాజీ పాల్గొన్నారు.

తాళ్లపూడిలో ముప్పిడి సుజాత

ప్రజాశక్తి-తాళ్లపూడి

టిడిపి కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు భార్య ముప్పిడి సుజాత మండల కేంద్రమైన తాళ్లపూడిలో స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నామన పరమేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తోట నరసింహంకు మద్దతుగా కుమార్తె, కోడలి ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి అభ్యర్థి తోట నరసింహంకు మద్దతుగా ఆయన కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి బుధవారం మండలంలోని గుమ్మళ్లదొడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టోను తుచు తప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బూటకపు హామీలతో అధికారంలోకి రావడానికి టిడిపి విశ్వ ప్రయత్నాలు చేస్తోందన్నారు. టిడిపి జనసేన ఇచ్చిన మేనిఫెస్టోకు అనుకూలంగా కూటమిలో ఉన్న బిజెపి ఇప్పటివరకు నోరు మెదపకపోవడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు, దాసరి చినబాబు, ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, సమ్మెట నాని, కర్రి సూరారెడ్డి, సర్పంచ్ సరకనం మురళీకృష్ణ, అబ్బిరెడ్డి చిన్ని, రామ్‌భద్రం, సమ్మెట రాంబాబు, దాసరి సీతాబాబు, బుల్లబ్బులు, కండెల్లి పెద్దిరాజు, కె.శివరామకృష్ణ పాల్గొన్నారు.

గాడిమొగలో ఉద్రిక్తత

వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ

కోరంటి పోలీస్‌స్టేషన్‌లో టిడిపి అభ్యర్థి ఫిర్యాదు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని గాడిమొగలో బుధవారం ఉద్రిక్తతత చోటుచేసుకుంది. ప్రచారంలో ఉన్న టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘర్షణ పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ ఘటనపై టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు కోరంగి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ప్రచారంలో భాగంగా బుధవారం గాడిమొగ గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో దాట్లకు పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. అదే సమయంలో ఐ.పోలవరం మండలం భైరవపాలెం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కోరంగి పంచాయతీలోని చిన్నబొడ్డు వెంకటాయపాలెంలో పొన్నాడ సతీమణి చేస్తున్న ఎన్నికల ప్రచారానికి అటుగా వెళుతున్నారు. గాడిమొగ గ్రామంలోకి వెళ్లొద్దంటూ టిడిపి అభ్యర్థిని వారు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరినొకరు తోసుకుంటూ కొట్లాటకు దిగారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దాట్ల సుబ్బరాజు కోరంగి ఎస్ఐ రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మీడియాతో మాట్లాడారు. ప్రచారానికి వస్తున్న తమను అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఒర్వలేకనే ఇటువంటి పనులకు దిగుతున్నారన్నారు. ఎంఎల్ఏ సతీష్‌కుమార్ తన గ్రామమైన మురమళ్లలో మంగళవారం ప్రచారం చేశారని, అప్పుడు తాము ఎలాంటి అడ్డంకులూ కల్పించలేదన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఎంఎల్ఏ పొన్నాడ జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఫిర్యాదు చేయడంతో కోరంగి ఎస్ఐ రవికుమార్ తన సిబ్బందితో గాడిమొగలో పర్యటించారు.

పలువురు జనసేనలో చేరిక

ప్రజాశక్తి -కాకినాడ రూరల్, కరప

పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోనికి వందలాదిగా చేరుతున్నారని పంతం నానాజీ అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చింతకాయల శ్రీను, తన అనుచరులు 300 మందితో జనసేన పార్టీలోనికి చేరారు. వీరికి పంతం నానాజీ కండువాలు కప్పి జనసేన పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ చింతకాయల శ్రీను మాట్లాడారు. వైసిపి హయాంలో మత్స్యకారులకు సరైన గుర్తింపు లేదన్నారు. కరప గ్రామం పల్లి పేటకు చెందిన 50 మంది వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. అలాగే 48వ డివిజన్‌కు చెందిన కొల్లబత్తుల రాజు సమక్షంలో 60 మంది జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

కాంగ్రెస్ విజయం కార్మికుల విజయం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కాంగ్రెస్ విజయం కార్మికుల విజయం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. డే సందర్భంగా స్థానిక వెంకటేశ్వర మార్కెట్ లో నిర్వహించిన కార్మిక మహా ప్రదర్శన-బహిరంగ సభలో ఇండియా బ్లాక్ బలపరిచిన రాజమండ్రి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజుతో కలిసి రామకృష్ణ పాల్గొన్నారు. తొలుత అరుణపతాకాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో రామకృష్ణ మాట్లాడారు. కాంగ్రెస్ విజయం కార్మికుల విజయం అని రుద్రరాజు లాంటి సామాన్యుడకు మనం అండగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయనకు మద్దతు తెలపాలి కోరారు. రుద్రరాజు కార్మిక పక్షపాతి అని ఎప్పుడు ఎటు వంటి సమస్య వచ్చిన ముందు ఉండిపోరాడే లక్ష్యం ఉన్నవాడు అని తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి రుద్రరాజు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో బిజెపి సర్కారు తీసుకొచ్చిన ప్రయివేటైజేషన్ వల్ల కార్మికులు ఉపాధికి దూరమవుతున్నారన్నారు. నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మిక పక్షాన, పేద ప్రజల పక్షన పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. తనతో పాటూ అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి ఎర్రసైన్యం కదలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి మధు కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి బోడ వెంకట్,రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్,రాజానగరం అభ్యర్థి పెద్ద బాబు,సిపిఐ నగర కార్యదర్శి కొండల్రావు తదితరులు పాల్గొన్నారు.

నేరస్తులను రాజకీయాల్లోకి రాకుండా చూడాలి

ఎన్నికల భారతం' గ్రంథం ఆవిష్కరణలో ముప్పాళ్ల సుబ్బారావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేరచరిత్ర ఉన్న వారిని రాజకీయాల్లోకి రాకుండా విద్యాధికులు, మేధావులు అడ్డుకోవాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు అన్నారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో స్థానిక గణేశ్ చౌక్‌లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన "ఎన్నికల భారతం" కవితా సంకలనం గ్రంథావిష్కరణ, నేటి ఎన్నికల తీరుతెన్నులపై కవితా గోష్టి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ఎన్నికల భారతం" గ్రంథావిష్కరణ చేసి మాట్లాడుతూ ఒకప్పుడు రాజకీయాల్లో వావిలాల గోపాలకష్ణయ్య వంటి మహానుభావులు స్వతంత్రులుగా పోటీ చేసి నెగ్గారన్నారు. నేడు ఎన్నికలు భ్రష్టు పట్టాయన్నారు. డబ్బుతో ఓట్లు కొనుక్కొని 30 శాతం ఓట్లతో నేరచరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చి అధికారం చలాయిస్తున్నారన్నారు. దీన్ని మేధావులు, విద్యాధికులు, మధ్యతరగతి ప్రజలు అడ్డుకొని రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన అరసం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమాలు కూడా సాగించి, కీలక భూమిక పోషించిందన్నారు. సమాజ మార్పుకు సాహిత్యం దోహదపడుతుందని అందుకు అరసం విశేషంగా కషి చేస్తుందని డాక్టర్ రామారెడ్డి అన్నారు. తొలుత స్వాగతం పలికిన అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సమాజంలో చైతన్యం తీసుకువచ్చి, సమాజ అభివృద్ధికి దోహదపడే గ్రంథాలను ప్రచురిస్తుందన్నారు. సాహితీవేత్తలు అందరూ అరసంలో సభ్యులుగా చేరి వాటిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అరసం జిల్లా కార్యదర్శి డా. బి.హెచ్.వి. రమాదేవి సభను నిర్వహించి మాట్లాడుతూ శ్రీశ్రీ వంటి వారు ఎన్నికల రాజకీయాల ఉల్లేఖనలను గుర్తు చేసి, కవితా గోష్టిని ప్రారంభించి 'ఓటున్న ప్రజలకు కోటి దండాలు' అనే కవితను ఆలపించారు. ఈ సందర్భంగా అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.పృథ్వీ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డి ఆయన్ను శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. "ఎన్నికల భారతం" కవితా సంకలనం తొలి పుస్తకాన్ని అరసం జిల్లా కార్యవర్గ సభ్యుడు లోలభట్టు శ్రీనివాసరాజు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే. పార్థసారథి, అరసం జిల్లా ఉపాధ్యక్షులు డా. తరపట్ల సత్యనారాయణ, సభ్యులు డా. పి.వి.బి. సంజీవరావు, బంగారు వి బి ఆచార్యులు, మల్లెమొగ్గల గోపాలరావు, బూడిద వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల భారతం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముప్పాళ్ల సుబ్బారావు, కర్రి రామారెడ్డి తదితరులు

మేనిఫెస్టోలో చెప్పినట్టు చేసే పార్టీ కాంగ్రెస్

రాజమండ్రి పార్లమెంటు అభ్యర్థి గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్‌డిఎ కూటమి, వైసిపి మేనిఫెస్టోలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలకు బాగా చేరువుగా ఉందని రాజమండ్రి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. ఎఐసిసి ఇచ్చిన మేనిఫెస్టోలో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన నవరత్నాలు మేనిఫెస్టో ప్రజలకు మేలు చేకూర్చేదిగా ఉందన్నారు. స్థానిక సోమాలమ్మ పుంత రోడ్డులో రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ చెప్పిందంటే చేస్తుందని, గతంలో వైఎస్ఆర్ హయాంలో ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ వంటి హామీలు అమలు చేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే ప్రత్యేక హోదాపై సంతకం, రైతులకు రుణమాఫీ, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య, ప్రతి పేద మహిళకు నెలకు రూ.8,330 అందిస్తామన్నారు. రైతాంగానికి మద్దతు ధర, ఉపాధి హామీ కింద కూలీలలకు కనీస వేతనం లభించేలా చూడడం వంటి హామీలను కాంగ్రెస్ ఇస్తోందన్నారు.

దేశ వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, రైతులకు రెండు లక్షల రూపాయలు వరకు రుణాలు మాఫీ చేస్తామని రుద్రరాజు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో మేనిఫెస్టో రూపకల్పనకు ఒక కమిటీ ఉంటుందని, అలాగే మేనిఫెస్టో అమలు చేయడానికి కూడా ఒక కమిటీ ఉంటుందని అందుకే కర్ణాటక, తెలంగాణా తదితర రాష్ట్రాల్లో మేనిఫెస్టో అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. రాజమండ్రిలో బ్లేడు, గంజాయి బ్యాచులు ఎక్కువగా తయారయ్యాయన్నారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటే వారిపై ఒత్తిళ్లు పెడుతున్నారన్నారు. ఇలాంటి ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభ్వుం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కాకుండా చూస్తామన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎన్‌డిఎ కూటమిని ఎదుర్కోవాలంటే ఇండియా కూటమి అధికారంలోకి రావాలన్నారు. రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత మోడీలో కాన్ఫిడెన్స్ తగ్గిందన్నారు.కాబట్టే స్ట్రాటజీ మార్చేసి, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి 200 స్థానాలు కూడా గెలవలేదనానద్రు. మహారాష్ట్ర వంటి చోట్ల ఇండియా కూటమి గెలవబోతోందని ఆయన జోశ్యం చెప్పారు. రాష్ట్రంలో బిజెపి ఏ పార్టీతో పొత్తులో ఉందో తెలియడం లేదన్నారు. ఒకపక్క టిడిపి, జనసేనలతో పొత్తు అంటూ మరో పక్క జగన్‌తో సంబంధం పెట్టుకుందన్నారు. కూటమి మేనిఫెస్టో విడుదల చేస్తున్నప్పుడు పక్కన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి లేరని, పార్టీ అధ్యక్షురాలు లేకుండా మేనిఫెస్టో ఎలా విడుదల చేస్తారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కి బిజెపికి ఏమాత్రం సంబంధం లేదని దీంతో తేటతెల్లం అయ్యిందన్నారు. చంద్రబాబు నాయుడుని 53రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించి, తద్వారా బిజెపి లోబరుచుకుందన్నారు. ఒక శాతం ఓట్లు కూడా లేని బిజెపికి ఆరు ఎంపీ సీట్లు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే ఇండియా కూటమి గెలవాలన్నారు. సిపిఐ నాయకురాలు అక్కినేని వనజ, రాజమండ్రి సిటి కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్, రాజమండ్రి రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి మురళి, సిపిఐ జిల్లా కార్యదర్శి టి.మధు, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

వైసిపి హయాంలో పాలన కుంటుబడింది : నానాజీ

ప్రజాశక్తి -కాకినాడ రూరల్

వైసిపి హయాంలో పాలన కుంటుడిందని, ఎస్‌సి, బిసి, మైనార్టీలకు పూర్తిగా మొండిచేయి చూపించారని జనసేన అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ తిమ్మాపురంలో టిడిపి కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్ఏ పిల్లి అనంతలక్ష్మి దంపతులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గాజు గ్లాస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తొలుత గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని పంతం నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో ఐదేళ్ల వైసిపి పాలనలో కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోలేదన్నారు. తాగునీరు, డ్రెయినేజీ సమస్యలు ఆలాగే ఉండిపోయాయన్నారు. కూటమి అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎటువంటి కుట్రలు చేసినా జనసేన గెలుపును అడ్డుకోలేరన్నారు. టిడిపి రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబును, రూరల్ లో పంతం నానాజీ గెలుపుకు అంతా కృషి చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో తాము అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కాకినాడ రూరల్ కో-కన్వీనర్ కటకంశెట్టి బాబి, ఎలక్షన్ కో-ఆర్డినేటర్ టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పింకే శ్రీనివాస్ బాబా,టిడిపి నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, సీతయ్య దొర, కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే తిమాపురంలో జనసేన అభ్యర్థి పంతం నానాజీతోపాటు, కూటమి శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న జనసేన అభ్యర్థి నానాజీ